మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
12-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 218
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శనివారం, తిథి : ఏకాదశి ఉ.06.31 వరకు, నక్షత్రం: మృగశిర, తె :06.02 వరకు, వర్జ్యం: మ.03.17-05.02 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.43-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.46 వరకు



హవాయి ద్వీపంలో కార్చిచ్చు బీభత్సం..

2

53కు చేరిన మృతులు, వెయ్యికిపైగా ఇండ్లు దగ్ధం

గత ప్రభుత్వ బకాయిలన్నీ నేనే చెల్లించా

చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తే నరకమే: సీఎం

అది నారా వారి ఘన చరిత్ర.. నారీ వ్యతిరేక చరిత్ర : సీఎం జగన్

గతంలో అక్కచెల్లెమ్మలను మోసం చేసిన బాబు

14 వేల కోట్లకుపైగా బకాయిలు పెట్టిన చంద్రబాబు

చంద్రబాబు తీరుతో మోసపోయిన అమాయకులు

కోనసీమలో సున్నావడ్డీ పథకం ప్రారంభం

9.48 లక్షల సంఘాలకు రూ.1,353.76 కోట్ల చెల్లింపు

బటన్ నొక్కి విడుదల చేసిన సీఎం జగన్

కోనసీమ, ఆగస్టు 11 (మనం న్యూస్): గత ప్రభుత్వంలో అక్క, చెల్లమ్మలను మోసం చేశారని.. 14వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టారని చంద్రబాబు ప్రభుత్వంపై సీఎం జగన్ విమర్శలు గుప్పించారు. గత సర్కారు బకాయిలు పెట్టి డబ్బును తాము చెల్లించామని చెప్పారు. చంద్రబాబు వల్ల అనేక మంది అమాయకలు మోసపోయారని ఆరోపించారు. దేవుడి దయ వల్ల ఈరోజు మహిళలకు మంచి చేసే వైఎస్సార్ సున్నా వడ్డీ నిధుల విడుదల కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని సీఎం జగన్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ రూ.1,353.76 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. నాలుగో విడదల నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అక్కచెల్లెమ్మల సాధికారిత కోసం అడుగులు వేశామన్నారు. కోటి 5లక్షల మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలకు దిక్కుతోచడం లేదని.. వారి మైండ్‌లో ఫ్యూజులు ఎగిరిపోయాయంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. 2016లో చంద్రబాబు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు

..మిగతా 2లో

ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

నిరవధికంగా వాయిదాపడ్డ ఉభయ సభలు

వర్షాకాల సమావేశాలను కుదిపేసిన 'మణిపూర్'..

అవిశ్వాసానికే 'సగం' సమయం!

అధీర్ రంజన్ సస్పెన్షన్ ఎత్తివేతకు విపక్షం డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు తెరపడింది. శుక్రవారం ఉభయ సభలు నిరవధిక వాయిదా పడ్డాయి. జులై 20 నుంచి ఆగస్టు 11 వరకు ఈ సమావేశాలు కొనసాగాయి. లోక్‌సభ నిరవధిక వాయిదాను స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. జూలై 20న ప్రారంభమైన లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో 17సార్లు సభ సమావేశమైందని, 44 గంటల 15 నిమిషాలు సభ పనిచేసిందని ఆయన వివరించారు. 20 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, 22 బిల్లులను సభ ఆమోదించినట్టు చెప్పారు. సభాకార్యక్రమాలు సజావుగా సాగేందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అన్ని పార్టీల నేతలు, ఎంపీలకు ఓం బిర్లా కృతజ్ఞతలు తెలిపారు. సభా కార్యక్రమాల్లో భాగంగా జూలై 26న కేంద్రంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని విపక్షాలు ప్రవేశపెట్టగా స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీనిపై మూడు రోజుల పాటు చర్చ జరిగింది. 60మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం మూజువాణి ఓటుతో అవి శ్వాస తీర్మానం వీగిపోయింది. తీర్మానంలో భాగంగా

..మిగతా 2లో

చంద్రుని వైపు దూసుకెళ్లిన రష్యా రాకెట్

ఐదు దశాబ్దాల తరువాత..

వాషింగ్టన్, ఆగస్టు 11 : అమెరికా తలదన్నేలా అంతరిక్ష ప్రయోగాలు చేసు రష్యా, 47 ఏళ్ల తర్వాత చంద్రుడి మీదకు మళ్లీ రాకెట్ ప్రయోగం చేపట్టింది. దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా 25' అనే స్పేస్‌క్రాఫ్ట్‌ను శుక్రవారం ఉదయం విజయవంతంగా ప్రయోగించింది. రష్యా కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2.00 గంటలకు వాస్టోక్నీ కాస్మోడోమ్ నుంచి ఈ రాకెట్ నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఐదు రోజుల్లో ఇది చంద్రుడి కక్ష్యలోకి చేరనుంది. అనంతరం, జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగేందుకు అనువైన ప్రదేశం కోసం కొన్ని రోజుల పాటు (3 లేదా 7 రోజులు) అన్వేషించిన అనంతరం చంద్రుడిపై దిగుతుంది.

విద్వేష ప్రసంగాలపై సుప్రీం సీరియస్

కేసుల పరిశీలనకు కమిటీ ఏర్పాటుకు ఆదేశం

సామాన్య ప్రజలను రెచ్చగొట్టే విధంగా విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం ఆమోదయోగ్యం కాదు : సుప్రీం

2

బ్రిటీష్ చట్టాలకు ప్రక్షాళన..

ఐపీసీ, సీఆర్‌పీసీ స్థానంలో పార్లమెంటరీ కమిటీకి కొత్త చట్టాలు

మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన హోంమంత్రి అమిత్‌షా

2

ప్రధాని తీరు హుందాగా లేదు

మణిపూర్ తగలబడిపోతుంటే నవ్వు ఎలా వచ్చింది?

ప్రధానిపై రాహుల్ ఆగ్రహం

2

మట్టి దారులన్నీ.. మంచి రహదారులుగా

డోన్ నియోజకవర్గంలోని పల్లెపల్లెకు మహర్దశ

వెంగళాంపల్లి గ్రామంలో కొత్త రోడ్డు ప్రారంభం

గ్రామ ప్రజలతో మమేకమై గ్రీవెన్స్ స్వీకరణ

రెండు కిడ్నీలు కోల్పోయిన ఇద్దరు పోదొడ్డి గ్రామ చిన్నారులకు భరోసా

వెంగళాంపల్లి చెరువు పర్యాటకాభివృద్ధి పనుల పరిశీలన

ప్యాపిలి మండలంలో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

వివరాలు.. 6లో

వచ్చే ఉగాది నాటికి టీడీపీ, జనసేన ఉండవు

ఉంటే గుండు గీయించుకుంటా..

ఎంతసేపు రాజకీయాలే తప్ప.. చిత్తశుద్ధి లేదు

పవన్ దుకాణం తెరిచి 15 ఏండ్లు అవుతుంది..

అందులో ఏ వస్తువు లేదు

మంత్రి బొత్స సత్యనారాయణ

శ్రీకాకుళం, ఆగస్టు 11 (మనం న్యూస్): శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలో శుక్రవారం గడపగడపకు విజయోత్సవ సభలో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వచ్చే అమావాస్య(ఉగాది)నాటికి రెండు రాజకీయ పార్టీలు ఉండవని తెలిపారు. తెలుగుదేశం,

..మిగతా 2లో

అధైర్య పడొద్దు..

అక్రమ కేసుల బాధిత కుటుంబాలకు చంద్రబాబు ఫోన్

అమరావతి, ఆగస్టు 11 (మనం న్యూస్): పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో అక్రమ కేసుల బాధిత కుటుంబాలతో టీడీపీ అధినేత చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. అంగల్లు, పుంగనూరు ఘటనల్లో చంద్రబాబుతో సహా వందల మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసు కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు 12 ఎఫ్ఐఆర్లు కాగా, 317 మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్లతో కేసులు నమోదు చేశారు. ఇప్పటికే 81 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పెద్దఎత్తున అరెస్టులతో బాధితుల కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో అరెస్టు అయిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులతో చంద్రబాబు ఫోన్లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పార్టీ పూర్తి అండగా ఉంటుందని తెలిపారు. తప్పుడు కేసులు కోర్టులో నిలబడవన్నారు. కార్యకర్తల అక్రమ అరెస్టులు తనను ఎంతో బాధించాయని.. న్యాయ పోరాటం ద్వారా వారందరినీ

..మిగతా 2లో

ఉత్తరాంధ్రను దోచేస్తున్నారు

గతంలో తెలంగాణను ఇలాగే దోచారు

అందుకే వారు తన్ని తగలేశారు

ఉత్తరాంధ్ర భూములు, ఆస్తులపై వైసీపీ నేతల కళ్లు పడ్డాయి: పవన్

ఆంక్షలను దాటుకుని రుషికొండ సందర్శన

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

కొండపైకి రాకుండా బారికేడ్లతో అడ్డుకున్న పోలీసులు

పవన్ ప్రసంగంపై నోటీసులు జారీ

రుషికొండ అనే కొండ దాని వెనక ఉన్న గ్రామాన్ని తుపాన్లు లాంటి ప్రకృతి విపత్తుల నుంచి కాపాడుతూ ఉందని, అలాంటి కొండను నాశనం చేస్తున్నారని, ఉత్తరాంధ్ర భూములు, ఆస్తులపై వైఎస్ఆర్ సీపీ నేతల కళ్లు పడ్డాయి.. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు..

– పవన్ విమర్శలు

వివరాలు.. 2లో

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి

అమ్మలాంటి అమరావతిని చంపుతుంటే వారంతా ఏం చేస్తున్నారు : నారా లోకేశ్

క్రోసూరు, ఆగస్టు 11 (మనం న్యూస్): రాష్ట్ర అభివృద్ధికి జీవరేఖగా ఉండాల్సిన అమరావతిని జగన్ రాజకీయ కక్షతో చంపేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. యువగళం

..మిగతా 2లో

మంచిమాట

ఏది మనకు అన్నం పెడుతుందో
దానిని దైవంగా భావించాలి,
ఏది మనకు నీడనిస్తుందో
దానిని కోవెలగా భావించాలి,
ఏది మనకు మంచిని
నేర్పిస్తుందో దానిని
నిరంతరం స్మరించుకోవాలి.

శుభోదయం

హవాయి ద్వీపంలో కార్చిచ్చు బీభత్సం..

లహైనా(అమెరికా), ఆగస్టు 11 : అమెరికాలోని హవాయి ద్వీపంలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది.. అగ్నికీలలకు బలమైన గాలులు తోడవడంతో అక్కడి మావీయ్ ద్వీపం అల్లకల్లోలంగా మారింది. వేయ్యికిపైగా ఇళ్లు మటంల్లో తగులబడ్డాయి. ఇప్పటివరకు 53 మంది ఈ మంటల బారినపడి మరణించారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్నికి బలమైన ఈదురుగాలి తోడవడంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటల వల్ల గురువారం నాటికి 36మంది మృతిచెందగా, తాజాగా మరో 17మంది చనిపోయారని అధికారులు తెలిపారు. కాగా, మంగళవారం రాత్రి నుంచి ఈ కార్చిచ్చు వ్యాపిస్తున్నట్లు మావీయ్ కౌంటీ వర్గాలు వెల్లడించారు. హవాయి సమీపంలో గంటకు 82 మైళ్ల వేగంతో, మావీయ్‌లో గంటకు 62 మైళ్ల వేగంతో గాలులు వీస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంటల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, చెట్లు, కార్లు, ఇతర వాహనాలు కాలి బూడిదైనట్లు చెప్పారు. దావాగ్ని చుట్టుముట్టిన పరిస్థితుల కారణంగా అధికారులు రోడ్లను మూసివేశారు. ఒక్క హైవే మాత్రమే అందుబాటులో ఉడటంతో.. ఆ మార్గం గుండా వేలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఈ కార్చిచ్చు ఎప్పటికి అదుపులోకి వస్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. అలాగే ఇవి ఎక్కడి వరకు వ్యాపిస్తాయో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది.

విద్వేష ప్రసంగాలపై సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : దేశంలోని పలు చోట్ల విద్వేష ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు కొరడా ఝుళిపించింది. ఈ కేసుల పరిశీలనకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఆదేశించింది. విద్వేష ప్రసంగాలపై ఉక్కుపాదం మోపేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలంటూ జర్నలిస్టు షహీన్ అబ్దుల్లా వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎన్‌వీ ఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది మతాల మధ్య పరస్పర సామరస్యం, స్నేహం ఉండాలి. ఇది అన్ని మతాల బాధ్యత. విద్వేష ప్రసంగాల సమస్య ఏమాత్రం మంచిది కాదు. ఇది ఎవరికీ ఆమోదయోగ్యం కూడా కాదని ధర్మాసనం తెలిపింది. కమిటీ ఏర్పాటుకు సంబంధించి ఆగస్టు 18వ తేదీలోగా తమకు సమాధానం ఇవ్వాలని కేంద్రం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజన్‌ను ఆదేశించింది. విద్వేష ప్రసంగాలకు సంబంధించిన వీడియాలు, ఇతర సమాచారాన్ని నోడల్ ఆఫీసర్లకు అందచేయాలని పిటిషనర్‌ను కూడా ధర్మాసం ఆదేశించింది. కమిటీ ఏర్పాటుకు పోలీస్ చీఫ్‌ను ఆదేశిస్తామని, వివిధ ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లకు అందిన విద్వేష ప్రసంగాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు. అనంతరం, తదుపరి విచారణను ఆగస్టు 18వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

బ్రిటీష్ చట్టాలకు ప్రక్షాళన..

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : బ్రిటిష్ ఇండియా సర్కారు 163 ఏళ్ల క్రితం రూపొందించిన భారత శిక్షాస్మృతికి ఇక కాలం చెల్లిపోనుంది. ఇండియన్ పీనల్ కోడ్‌ను తొలగించి కేంద్ర సర్కారు దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురాబోతున్నది. ఈ మేరకు ఓ బిల్లును రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అంతేగాక దానిపై సూక్ష్మ పరిశీలన కోసం బిల్లును పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపనున్నట్లు కేంద్ర హోమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను కూడా కేంద్రం తొలగించనుంది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో చేయబోయే కొత్త చట్టం కోసం 'ది భారతీయ న్యాయ సంహిత 2023' బిల్లును తీసుకొచ్చింది. అదేవిధంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఈ మూడు బిల్లులను హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వీటన్నింటిని సూక్ష్మ పరిశీలనకై పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపనున్నట్లు తెలిపారు. ఈ పాత కాలం నాటి చట్టాలు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కాపాడేవిగా, బలోపేతం చేసేవిగా ఉన్నాయని, అంతేగాక ఆ చట్టాల తుది లక్ష్యం శిక్షించడమే తప్ప న్యాయం చేయడం కాదని హోంమంత్రి పేర్కొన్నారు. అందుకే ఆ కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త చట్టాలు చేస్తున్నామన్నారు. కొత్త చట్టాల ద్వారా భారత పౌరులకు న్యాయం జరుగుతుందని, వారి హక్కులకు రక్షణ ఉంటుందని తెలిపారు.

ప్రధాని తీరు హుందాగా లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : మణిపూర్ తగలబడుతుంటే పార్లమెంటులో ప్రధాని నవ్వుతూ జోకులేసుకున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఇంతకటంటే దౌర్భాగ్యం ఉంటుందా అని ప్రశ్నించారు. ప్రధానిగా ఉన్న వ్యక్తిచేసే పనేనా ఇది అన్నారు. మణిపూర్‌లో భరతమాతను హత్య చేశారని, వీళ్లు దోశద్రోహులే కానీ, దేశభక్తులు కాదని కేంద్రంలోని అధికార బీజేపీని అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో మీడియా సమావేశంలో మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. నెలలు తరబడి మణిపూర్ మండుతుంటే ఆ అంశంపై చర్చలో పాల్గొన్న ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని తప్పుపట్టారు. ప్రధాని హోదాకు ఇది తగదన్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో రాహుల్ మాట్లాడారు. గతరాత్రి పార్లమెంటులో ప్రధానమంత్రి 2 గంటల 13 నిమిషాలు మాట్లాడారు. చివర్లో మణిపూర్‌పై 2 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసురుతున్నారు. ఇది ఆయనకు తగదని మోదీని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్చార్చే ప్రయత్నం చేయలేదని చెప్పారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బీజేపీ తనను విమర్శించిందని అన్నారు. మణిపూర్‌పై అసలు చర్చలే జరగలేదని, కేవలం హింస మాత్రమే చోటచేసుకుందని ఆరోపించారు. హింసను మొదట అదుపు చేసి, ఆ తర్వాత దానికి చరమగీతం పాడాల్సి ఉంటుందన్నారు. ప్రధాని వద్ద ఇందుకు అవసరమైన అన్ని అస్త్రాలు ఉన్నప్పటికీ ఆయన వాటిని వాడలేదని, చేసిందేమీ లేకపోగా నవ్వులు చిందిస్తున్నారని తప్పుపట్టారు. మీడియాను వాళ్లు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారనే విషయం తనకు తెలుసునని, రాజ్యసభ, లోక్‌సభ టీవీని తమ అదుపులో పెట్టుకున్నారని, అయినప్పటికీ తాను తన పని తాను చేసుకుంటూ పోతానని చెప్పారు. భరతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని, భరత మాత పరిరక్షణకు కట్టుబడి ఉంటానని రాహుల్ మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉత్తరాంధ్రను దోచేస్తున్నారు

విశాఖపట్టణం, ఆగస్టు 11 (మనం న్యూస్): తెలంగాణలో ఇలాగే దోపిడీకి పాల్పడితే.. తన్ని తగలేశారని, చట్టాల్ని పరిరక్షించాల్సిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తానే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వీరు చట్టాల్ని ఉల్లంఘించొచ్చు కానీ, ఇతరులు శాంతియుత నిరసనలు తెలిపితే సహించలేరని అన్నారు. పవన్ కల్యాణ్ విశాఖపట్నంలోని రుషికొండను సందర్శించారు. ఆయన వెంట జనసేన కార్యకర్తలే కాకుండా, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన వెంట వెళ్లారు. రుషికొండను బయటి నుంచే పరిశీలించిన పవన్ కల్యాణ్ మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీసులు రుషికొండ లోపలికి అనుమతి ఇవ్వకపోవడంతో ఎదురుగా ఉన్న రోడ్డు పైనుంచే వాహనం ఎక్కి రుషికొండ వద్ద తవ్వకాలను, నిర్మాణాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. బారికేడ్లు కట్టి పవన్,అతని అనుచరులు కొండపైకి రాకుండా కట్టడి చేశారు. ఈ రుషికొండ అనే కొండ దాని వెనక ఉన్న గ్రామాన్ని తుపాన్లు లాంటి ప్రకృతి విపత్తుల నుంచి కాపాడుతూ ఉందని, అలాంటి కొండను నాశనం చేస్తున్నారని విమర్శించారు. గతంలో తెలంగాణను కూడా వీళ్లు ఇలాగే దోపిడీ చేశారని, అందుకే అక్కడి నుంచి తన్ని తగలేశారని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర భూములు, ఆస్తులపై వైఎస్ఆర్ సీపీ నేతల కళ్లు పడ్డాయని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని పవన్ విమర్శించారు. సీఎం జగన్ ఉండేందుకు ఇంకా ఎన్ని ఇళ్లు కావాలని పవన్ ప్రశ్నించారు. వైఎస్ఆర్ సీపీ నేతల దోపిడీ గురించి అందరికీ తెలియాలని, మీడియా కూడా దీనిపై చొరవ చూపాలని కోరారు. పోలీసుల ఆంక్షల మధ్యే విశాఖపట్నంలో పవన్ కల్యాణ్ రుషికొండ పర్యటన సాగింది. రుషికొండ వద్దకు కాకుండా ఎదురుగా ఉన్న రోడ్డులోకి మాత్రమే వెళ్లాలని పోలీసులు సూచించారు. నగరంలోని జోడుగుళ్ల పాలెం, విశాలాక్షి నగర్, జూపార్కు వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ మూడు ఏరియాల్లో ఓ పోలీసు ఉన్నతాధికారులను నియమించారు. ఆయన ఆధ్వర్యంలోనే వాహనాలను నియంత్రించారు. పవన్ కల్యాణ్ కాన్వాయ్ రుషికొండకు వెళ్తుండగా, దారి పొడవునా ఆయన కార్యకర్తలు, అభిమానులు బైకులపై, ఇంకొంత మంది పరిగెత్తు కుంటూ పవన్ ను అనుసరించారు. పోస్లలో వీడియోలు తీసుకుంటూ ఉత్సాహం కనబర్చారు. పవన్ కల్యాణ్ సీఎం కావాలని నినాదాలు చేశారు. మరోవైపు పవన్ కల్యాణ్ రుషికొడం పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. నగరంలోని జోడుగుళ్లపాలెం నుంచి పవన్ తో పాటు ఎనిమిది వాహనాలను మాత్రమే అనుమతించారు. జనసైనికుల్ని అనుమించేదిలేదని పోలీసులు ప్రకటించారు. హోటల్ నుంచి పవన్ వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని పోలీసులు తెలిపారు. రుషికొండ ఎదురుగా ఉన్న రోడ్డులో మాత్రమే పవన్ వెళ్లనున్నారు. రుషికొండను రోడ్డుపై నుంచే పరిశీలించాల్సి ఉంది. రుషికొండ వైపు వెళ్లకుండా తనను అడ్డుకుంటే.. అక్కడే ధర్నా చేయాలని పవన్ అనుకుంటున్నారన్న ప్రచారం జరిగింది. దీంతో పోలీసులు ఆ దారి గుండా పవన్ వాహనాలను

మాత్రమే అనుమతించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు విశాఖ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వారాహి యాత్రలో భాగంగా గురువారం జరిగిన సభలో పవన్ కల్యాణ్ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు విశాఖ తూర్పు ఏసీపీ పవన్ కల్యాణ్ కు నోటీసులు అందించారు. బహిరంగ సభలో పవన్ నిబంధనలు ఉల్లంఘించారని.. పవన్ ఇలా వ్యవహరించి ఉండకూడదని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కేసులు ఏమైనా నమోదు చేశారా లేదా అన్నదానిపై ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. లిక్కర్ అమ్మకాల ద్వారా సీఎం జగన్ 30 వేల కోట్లు సంపాదించారని జనసేన అధినేత ఆరోపించారు. గురువారం వైజాగ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. జగన్ సొంత బ్రేవరేజస్ పెట్టుకుని కోట్లు కొల్లగొట్టారని, వాటి ద్వారా ప్రజల ఓట్లు కొనేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. సారా కొట్టు నుంచి సిమెంట్ పరిశ్రమ దాకా అన్నీ జగన్ కిందే ఉన్నాయన్నారు. రుషికొండ జగన్ దేనని, ఫేమా అనే సంస్థ జగన్ దేనని అన్నారు. ఎవరి దగ్గరా డబ్బు ఉండకూడదని, ఎవరు పచ్చగా ఉండకూడదని, ఎవరూ తెల్లదుస్తులు ధరించరాదనే మనస్తత్వం జగన్ సొంతమన్నారు. ప్రజలు బాగా పరిపాలించమని అధికారం ఇస్తే జగన్ మాత్రం ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలని, ఒక్క కులంతోనే పదవులు ఇస్తున్నారని, రూలింగ్ కాస్ట్ వ్యవస్థకు తాను వ్యతిరేకమని పవన్ అన్నారు. తాము పాలించడానికే ఉన్నామని జగన్ భావిస్తున్నారని, ఇతర కులాలు పాలించబడడానికే ఉన్నారనే ధోరణిలో జగన్ రెడ్డి ఉన్నారని పవన్ విమర్శించారు. అందుకు తాను, జనసేన వ్యతిరేకమన్నారు. కీలకమైన పదవులు అన్నీ ఒకే కులానికి అప్పగిస్తున్నారని, రాజ్యాంగానికి కట్టుబడి ఉండాల్సిన వారు కులానికి కట్టుబడి ఉంటున్నారని అన్నారు. జనసేన అధికారం ఇస్తే అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తామన్నారు. జగన్ ఒక డెకాయిడ్, దొంగ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్ ప్రజలకు తెలియకుండా ఏమీ ఉండకూడదని, కాగ్‌కు లెక్కలు చూపించకుండా వేల కోట్లు దోచేశారని విమర్శించారు.గ్రామ స్వరాజ్యం అంటే వలంటీర్లతో గ్రామాలను నింపడం కాదని, పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించడం అన్నారు. రూ.4,500 కోట్లు పంచాయతీ నిధులు దారి మళ్లించారని, పంచాయతీలకు రావాల్సిన 1,191కోట్లను వలంటీర్లకు జీతాలుగా ఇచ్చారని ఆరోపించారు. పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ కొనుక్కోవడానికి నిధులు లేవన్నారు. పంచాయతీల అభివృద్ధి, స్వయం ప్రతిపత్తికి కట్టుబడి ఉన్నానని అన్నారు. కేంద్రం నుంచి నేరుగా పంచాయతీ ఖాతాల్లో నిధులు జమ చేసేలా పెద్దలతో మాట్లాడతాన న్నారు. గ్రామ సభలను బలోపేతం చేస్తామని చెప్పారు. సర్పంచ్‌లు నిధుల కోసం కోర్టులకు వెళ్లాలని జనసేన అండగా ఉంటుందన్నారు.

విశాఖలో పవన్ కళ్యాణ్ పర్యటనపై ఆంక్షలు

- రుషికొండకు పరిమిత సంఖ్యలో వెళ్లాలని ఆదేశాలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రుషికొండ పర్యటనపై విశాఖ పోలీసులు ఆంక్షలు విధించారు. భీమిలి నియోజకవర్గంలోని రుషికొండను పవన్ కళ్యాణ్ సందర్శించనున్న క్రమంలో పోలీసులు ఎన్నడూ లేనంతగా ఆంక్షలు విధించడం పట్ల జనసైనికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోడుగులపాలెం వద్ద నుంచి అందరూ ఆగిపోవాలని.. రాడిసన్ బ్లూ హోటల్ వద్ద నుంచి అధ్యక్షుడు పవన్ వాహనం ఒక్కటిని మాత్రమే అనుమతిస్తామని పోలీసులు చెప్పారు. రుషికొండ వద్ద రోడ్డుకు కుడివైపున వెళ్లకూడదని తెలిపారు. ఎడమవైపునే వెళ్లాలని పోలీసుల షరతులు విధించారు. కుడివైపున ఉన్న రుషికొండ వైపు కాకుండా ఎడమ వైపు వెళ్లమనడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే రుషికొండ వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేయకూడదంటూ మరో రూల్ పెట్టారు. గీతం యూనివర్సిటీ వద్దకు వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు ఆంక్షలపై జనసేన నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలు వెలిబుచ్చుతున్నారు. రుషికొండ ఏమైనా నిషేధిత ప్రాంతమా అని జనసేన నేతలు ప్రశ్నిస్తున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులపై ఆంక్షలు, రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తాయని జనసేన న్యాయవాదులు చెబుతున్నారు.

గత ప్రభుత్వ బకాయిలన్నీ నేనే చెల్లించా

(మొదటిపేజీ తరువాయి)

మోసానికి ఏ,బీ గ్రేడ్ సంఘాలన్నీ సీ,డీ గ్రేడ్‌కు దిగజారాయన్నారు. ఇంత మంచి పథకాలను గత ప్రభుత్వాలా హయాంలో అసలు చూసైనా ఉండరని చెప్పుకొచ్చారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు సామాజిక న్యాయం ఉందా అని ప్రశ్నించారు. మీ బిడ్డల భవిష్యత్ గురించి ఏనాడైనా ఆలోచించారా అని అడిగారు. అలాగే పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం బడులు పెడితే అడ్డుకోవాలని చూశారని, పేదలకు ఇళ్లు కట్టిస్తుంటే కూడా అడ్డుకున్న చరిత్ర చంద్రబాబుది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పేరు చెబితే ఆయన చేసిన మోసాలు, వెన్నుపోటులే గుర్తొస్తాయి తప్పితే.. ఒక్క పథకం కూడా గుర్తుకు రాదని చెప్పారు. బాబు కోసం ఆయన దత్తపుత్రుడు పరుగులు పెడుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు గనుక మరోసారి సీఎం అయితే ప్రజలకు ఏమాత్రం మంచి జరగదని సీఎం జగన్ తెలిపారు. చంద్రబాబు తనకు గిట్టని వారి అంతు చూస్తారని, అందుకే ఆయనకు అధికారం ఇవ్వాలని కోరుతున్నారంటూ విమర్శించారు. చంద్రబాబు దళితులను చీల్చి వారికి నరకం చూపించారన్నారు. మైనార్టీల ఓటు బ్యాంకు కోసం వారికి నరకం చూపిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ఎస్టీలకు చంద్రబాబు ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదని, బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు బెదిరించారన్నారు. అలాగే మొన్నటి పుంగనూరు ఘటన గురించి తెలిసి తాను చాలా బాధపడినట్లు వెల్లడించారు. ఇలాంటి రాక్షసులకు ఎందుకు సెక్యూరిటీ ఇవ్వాలనిపించిందని చెప్పారు. ఒక రూట్‌లో పర్మిషన్ తీసుకొని ఇంకో రూట్‌లో వెళ్లాల్సిన అవసరం ఏంటని సీఎం జగన్ ప్రశ్నించారు. 47 మంది పోలీసులకు గాయాలు అయ్యేలా చేశారని.. ఓ పోలీసు అయితే కన్నే పోగొట్టు కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శవ రాజకీయాలకు సైతం చంద్రబాబు వెనుకాడడం లేదని రాబోయే రోజుల్లో నీచ రాజకీయాలు ఎక్కువ చేస్తారని ఆరోపించారు. మీ జీవితాలు, మీ బిడ్డల జీవితాలు ఏమాత్రం బాగుండాలనుకున్న చంద్రబాబుకు ఓటు వేయొద్దని వివరించారు.

సీఎం జగన్ పర్యటనతో పలువరి అరెస్ట్

అమలాపురం: సీఎం జగన్ అమలాపురం పర్యటన నేపథ్యంలో పలువురు విపక్ష నేతలను పోలీసులు నిర్బంధించారు. ముందస్తుగా జనసేన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమలాపురం పట్టణ కార్యాలయం వద్ద ఉన్న ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబుతో సహా పలువురిని వేరే ప్రాంతానికి తరలించారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని దళిత నాయకులు పిలుపునిచ్చిన నేపథ్యంలో సీఎం అమలాపురం వస్తున్న సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేడు తిరుపతిరావును పోలీసులు అరెస్ట్ చేసి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

మణిపూర్ హింసతో సహా పలు అంశాలపై అధికార, విపక్ష సభ్యులు తమ వాదనలతో సభను హోరెత్తించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడం ఇది రెండో సారి. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక క్యాటగిరి హోదా కల్పించే విషయమై మోదీ ప్రభుత్వంపై తొలిసారి 2018లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, ఆ తీర్మానం వీగిపోయింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆద్యంతరం రసాభాసగా కొనసాగాయి. అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ ఉభయసభల్లోనూ ఎలాంటి ఫలవంతమైన చర్చ లేకుండానే పార్లమెంటు వరాకాల సమావేశాలు ముగిసిపోయాయి. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల అంశం ఉభయసభలను కుదిపేసింది. మణిపూర్ అంశం చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుపట్టడంతో.. ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. విపక్షాల ఆందోళనల నడుమే అధికార పక్షం కొన్ని బిల్లులకు ఏకపక్షంగా ఆమోదముద్ర వేయించుకుంది. ఆఖరి రోజైన శుక్రవారం లోక్‌సభలో కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నాయకుడు అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్‌పై రభస జరిగింది. రాజ్యసభలోనూ ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దాలపై సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని డిమాండ్‌లు వెల్లువెత్తాయి. శుక్రవారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే అధిర్ రంజన్ చౌదరిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల సభ్యులంతా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను ముందుగా 12 గంటల వరకు, ఆ తర్వాత 12.30 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం కూడా సభలో పరిస్థితి మారకపోవడంతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధిక వాయిదా వేశారు. ఇక రాజ్యసభలో కూడా ఎలాంటి పనికొచ్చే చర్చ లేకుండానే తుడిచిపెట్టుకుపోయింది. ఆఖరిరోజైన శుక్రవారం కూడా విపక్షాల నిరసనల నడుమే ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ రాజ్యసభను నిరవధిక వాయిదా వేశారు. కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌధరి సస్పెన్షన్‌పై పార్లమెంట్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అధీర్ సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ.. ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు ఆందోళన చేపట్టారు. లోక్ సభ ప్రారంభం కాగానే అధీర్ రంజన్ పై వేటును ఎత్తివేయాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే.. అధీర్ రంజన్ చౌధరి సస్పెన్షన్‌ను ప్రస్తావించారు. అధీర్‌ను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. 'అధీర్ సభలో 'నీరవ్ మోదీ' అని మాత్రమే అన్నారు. 'నీరవ్' అంటే శాంతి (హిందీలో నిశ్శబ్దం) అని అర్థం. అంతమాత్రానికే సస్పెండ్ చేస్తారా..? అతన్ని సస్పెండ్ చేయడం మంచిది కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యసభ ఛైర్మన్ కోరుతున్నాను అని ఖర్గే అన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో గురువారం కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌధరి ప్రధాని మోదీపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. బ్యాంకులకు వేల కోట్లు లూటీ చేసి పారిపోయిన నీరవ్ మోదీ గురించి అధీర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. వ్యాపారవేత్త నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోలేదని, కానీ ప్రధాని రూపంలో మౌనంగా ఉన్నట్లు అధీర్ ఆరోపించారు. దీంతో సభ నుంచి అధీర్‌ను సస్పెండ్ చేశారు.

మేం తొలగించింది 'భరతమాత' పదాన్ని కాదు

- రాహుల్ విమర్శలపై కేంద్రం స్పందన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : 'భరతమాత' అనే పదాలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడం అవమానకరమంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రం స్పందించింది. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. 'మేం తొలగించింది అమర్యాదకరమైన పదాలను మాత్రమే. భరతమాత అనే పదాన్ని కాదు' అని స్పష్టత ఇచ్చారు.

వచ్చే ఉగాది నాటికి టీడీపీ, జనసేన ఉండవు..

(మొదటిపేజీ తరువాయి)

జనసేన ఉండవని.. ఉంటే గుండు గీయించుకుంటానని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతసేపు రాజకీయాలే తప్ప.. చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. రాజకీయ అనుభవంతో చెబుతున్నానని.. ప్రజలకు మంచి చేయాలనే తపన వారికి లేదని మంత్రి బొత్స పేర్కొన్నారు. తోటపల్లిని తానే శంకుస్థాపన చేశానని మంత్రి బొత్స చెప్పారు. ఎన్నికలకు మూడు రోజులు ముందు శంకుస్థాపన చేసినట్లు చెప్పడం.. సిగ్గులేదా అని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికలు వచ్చిన్నప్పుడే స్కీములు గుర్తొస్తున్నాయి అని మంత్రి ఫైర్ అయ్యారు. మరోవైపు జగన్ మోహన్ రెడ్డిని విమర్శిస్తే మట్టి కొట్టుకుపోతారని ఆయన ఆరోపించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఎందుకు అని అంటుంటే ఆశ్చర్యం వేస్తుందని.. జగన్ పెట్టామన్నారా, విజయమ్మ పెట్టమన్నారా.. ప్రజలు అభిమానంతో వైఎస్ విగ్రహాలు పెట్టుకున్నారని మంత్రి బొత్స తెలిపారు.

పవన్ దుకాణం తెరిచి 15 ఏండ్లు అవుతుంది..

ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీలలో దూకుడు పెరుగుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమదైన శైలిలో విమర్శనాస్త్రాలు ఝుళిపిస్తున్నారు. తాజాగా.. మంత్రి బొత్స సత్యనారాయణ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అవగాహానలేని చేతలు, మాటలు మాట్లాడే సెలబ్రెటీ అని పవన్‌ను దుయ్యబట్టారు మంత్రి బొత్స సత్యనారాయణ. ముఖ్

బోయకొండ గంగమ్మ సన్నిధిలో ముడా చైర్మన్

సోమల, ఆగస్టు 11, మనం న్యూస్ : చౌడేపల్లి మండలం దిగువ పల్లె పంచాయతీ బోయకొండ లో వెలసిన మహిమాన్విత శక్తి స్వరూపిణి శ్రీ బోయకొండ గంగమ్మ ను మదనపల్లి కుప్పం పలమనేరు అర్బన్ డెవలప్మెంట్ అథారటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. రాహుకాల పూజలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయకొండలో యాదవ కులస్తులు పూజారులుగా ఉన్నారని, అలాగే తమ ఆరాధ్య దైవంగా కూడా కొలుస్తున్నామని పేర్కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే బోయకొండమ్మ ఆశీస్సులతో ఈ నెల 14న పుంగనూరులో నిర్వహించిన యాదవ సదస్సు విజయవంతం కావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ప్రధాన అర్చకులు గంగిరెడ్డి స్వామి ఆధ్వర్యంలో పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి సాంప్రదాయ రీతిలో సన్మానించారు.

అవయవదానంపై సమాజంలో అవగాహన పెరగాలి

- టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి
- స్విమ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం విజయవంతం

తిరుపతి, ఆగస్టు 11, మనం న్యూస్ : అవయవదానంపై సమాజంలో అవగాహన పెరగాలని ఆ దిశగా యువత, విద్యార్థులు కృషి చేయాలని టిటిడి పాలకమండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మహతి ఆడిటోరియంలో స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమానికి భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలిగించేందుకు కృషి జరగాలని పేర్కొన్నారు. మరణం ఖాయమని తెలిసినా బతుకు మీద ఆశతో అవయవదానానికి చాలా మంది ముందుకు రావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. పంచ భూతాలతో ఆవరింపబడిన ఆత్మ ఒక్కటే శాశ్వతమని, అవయవాలు శాశ్వతం కాదన్నారు. అవయవాలను ట్రాన్స్ ప్లాంట్ చేసే అత్యుత్తమ హాస్పిటల్ వ్యవస్థ మన వద్ద ఉందని అయితే అవయవదానం చేసేందుకు ఎక్కువ మంది ముందుకు రాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వంటి అవయవాలను తయారు చేసుకోజాలమని అయితే మరణానికి దగ్గరగా ఉన్న వారు అవయదానం చేస్తే ఆరోగ్యంగా ఉండే అవయవాలతో బ్రతికే అవకాశం ఉన్న వారిని బ్రతికించే ఆవకాశం. ఉంటుందన్నారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ అవయవదినం సందర్భంగా ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన స్విమ్స్ అధికారులను ఆయన అభినందించారు. టిటిడీ ఈవో ఎ.వి. ధర్మారెడ్డి ప్రసంగిస్తూ తిరుపతిలో వైద్య సౌకర్యాలకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తిరుపతిలో క్యాన్సర్ వ్యాధి నయం కాకపోతే దేశంలో మరెక్కడా నయం కాదన్నట్లుగా బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీని రూ.250 కోట్లతో స్విమ్స్ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయలో చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు దిగ్విజయంగా జరుగుతున్నాయన్నారు. స్విమ్స్ ఇప్పటికే కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని. లైసెన్స్ రాగానే త్వరలో లివర్, పాంక్రియాస్ మార్పిడి శస్త్ర చికిత్సలు ప్రారంభించనున్నట్ల పేర్కొన్నారు. అవయవ దానంపై విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆ క్రమంలో ఇళ్లలో తల్లిదండ్రులకు, బంధువులకు అవయవ దానం విశిష్టతను వివరించి అవగాహన కల్పించాలన్నారు. టి.టి.డి. జె.. ఈ.వో. స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదా భార్గవి సభకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ.. అవయవదానం దినోత్సవం సందర్భంగా స్విమ్స్ మొట్టమొదటి సారి ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం, టిటిడి పాలకమండలి అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అవయవదానంపై స్విమ్స్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆవయవదానం ఆవశ్యకతను ప్రజలల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్లు కావాలని ఆమె ఆకాంక్షించారు. అవయవదానం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో టిటిడికి చెందిన 28 పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారని వారందరూ అవయవదానంపై అవగాహన కల్పించేందుకు నడుం బిగించాలని సూచించారు.

స్విమ్స్ నుంచి మహతి ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ...

అంతకముందు శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి నుండి శుక్రవారం ఉదయం ప్రపంచ అవయవదాన దినోత్సవము పురస్కరించుకొని మహాతి ఆడిటోరియం వరకు అవగాహన ర్యాలిని టిటిడి జె.ఈ.ఓ, స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదా భార్గవి జెండా ఊపి అవగాహన ర్యాలిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. డా.శ్రీహరి, పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం డైరెక్టర్ డా ఎన్. శ్రీనాథ్ రెడ్డి, బర్డ్ స్పెషల్ ఆఫీసర్ డావ రాచపల్లి రెడ్డిప్పు రెడ్డి మరియు స్విమ్స్ డీన్ డావ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా అపర్ణ బీట్ల, మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా శరణ్ బి సింగ్. కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా కె.మాధవి, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డావ సుధారాణి గార్లు, ఇతర విభాగాధిపతులు, వైద్యులు, ఎం.బీ.బీ.ఎస్, ఫిజియోథెరఫి, నర్సింగ్ కళాశాలల విద్యా ర్థిని, విద్యార్థులు. బర్డ్ హాస్పిటల్ సిబ్బంది, పద్మావతి చిన్నపిల్లల హాస్పిటల్ వారు పాల్గొని ప్లే కార్డు), కరపత్రములు పంచుతూ అవ యవదాన ఆవశ్యకత నినాదాలతో మహాతి ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించారు.

అమరవీరుల కుటుంబ సభ్యుల సంక్షేమానికి నిరంతరం సహకరిస్తాం

- దేశ సేవలో కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి ప్రాణాలు సైతం కోల్పోయిన వారిని మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది
- రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి

చిత్తూరు, ఆగస్టు 11, మనం న్యూస్ :సైనికుల సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నమేమందరం వారికి సేవ చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇటువంటి మహోత్సవ కార్యక్రమంలో పాలొనడం ఆనందకరంగా ఉందని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు స్త్రీ శిశు సంక్షేమ వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఇంచార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు,పలమనేరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివా సులు, వెంకటే గౌడ,జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, ఎస్పీ రిశాంత్ రెడ్డి లతో కలసి తదితరులతో చిత్తూరు బస్టాండ్ సమీపంలో అమర వీరుల స్తూపంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ లో ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ సైనికుల సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నమేమందరం వారికి సేవ చేయడానికిసంసిద్ధంగా ఉన్నామని, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇటువంటి మహోత్సవ కార్య క్రమంలోపాల్గొనడంఆనందకరంగా ఉందని,వారు చేసిన సేవలను స్మరించు కోవడంమనబాధ్యత అన్నారు. రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది అమరవీరులు ఉన్నారని, ఇప్పటికీ దేశసేవలోఉన్నవారు కూడా జిల్లాలో భారీ ఎత్తున ఉన్నారని ఇందుకు స్మారక చిహ్నం ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని వారి త్యాగ నిరతి దేశానికి గర్వకారణమన్నారుయుద్ధాలు టెర్రిస్టుల చేతిలో అనుకోకుండా మరణించిన వారి కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు వారి సేవ కోసం నిత్యం కృషి చేయడం జరుగుతుందని వారు స్థిర నివాసం ఏర్పాటుచేసుకోవాలని భావిస్తే వారికి ప్రభుత్వం అండగా ఉండడంతోపాటు స్థలం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగంసకాలంలో వారికి సేవలు అందించేందుకు జిల్లా కలెక్టర్ తమ సంసిద్ధతను తెలపడం జరిగిందని మంత్రి తెలిపారు.కుటుంబ సభ్యులను వదిలి ఎంతో దూరంలో దేశానికి సేవలు అందిస్తున్న సైనికులు, దేశానికి సేవలు అందించి వీర మరణం పొందిన వారి కుటుంబ సభ్యులు, మాజీ సైనికుల విషయంలో ప్రభుత్వంచిత్తశుద్ధితో పనిచేస్తుందన న్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా మనము దేశ సేవలో కోల్పోయిన వారిని స్మరించుకోవడం జరుగుతోందని, చిత్తూరులో ఇటువంటి గొప్ప కార్యక్రమం ఈ సందర్భంగా ఏర్పాటుచేసినందుకు చాలా సంతోషం గా ఉందని వారి సేవ కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని త్వరలో వారికి మంత్రివర్యులు చెప్పిన విధంగా ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని అన్నారు.ఎస్పీ రిశాంత్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధాలతో పాటు ఇతర దేశాల నుంచి వచ్చే ముప్పును ఎప్పటికప్పుడు కనుక్కొని మనల్ని క్షేమంగా ఉంచు తున్న సైనికులు మరియు మాజీ సైనికుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని వారికి కానీ వారి కుటుంబ సభ్యులు కానీ ఎటువంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ ప్రత్యేకం గా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. విశిష్ట సేవాగ్రహిత చిత్తూరు జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు వెంకట రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ముగ్గురు సైనికులను చిత్తూరు జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో కోల్పోవడం జరిగిందని ప్రభుత్వం సకాలంలో స్పందించి వారి కుటుంబ సభ్యులకు 50 లక్షలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా సైనికుల సమస్యల విషయంలో అన్ని శాఖల వారు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద,చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి , జిల్లా సైనిక సంక్షేమ అధికారి విజయ్ శంకర్ రెడ్డి ఇతర నగర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ సున్నా వడ్డీ నిధులు విడుదల చేసిన సీఎం జగన్

- రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాలు
- 1,05, 13, 365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన రూ. 1,353.76 కోట్ల 365
- చిత్తూరు జిల్లా వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా 34,286 మహిళ సంఘాలు
- 4,39,958మంది మహిళలకు సంబంధించి రూ.50.34 కోట్లు

చిత్తూరు, ఆగస్టు 11, మనం న్యూస్ : స్వయం సహాయక సంఘ అక్క చెల్లెమ్మలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజాసంకల్ప యాత్రలో చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు స్త్రీ శిశు సంక్షేమ మరియు వికలాంగుల వయో వృద్ధుల శాఖా మంత్రి ఉష శ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణ,శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.శుక్రవారం ఉదయం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా మహిళ సంఘాల బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగింది,చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో ఇన్చార్జి మంత్రి మరియు స్త్రీ శిశు సంక్షేమ మరియు వికలాంగుల వయో వృద్ధుల శాఖా మంత్రి ఉష శ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణ,శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ఎస్.షన్మోహన్, చిత్తూరు,పలమనేరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు,వెంకటే గౌడ్, నగర మేయర్ అముద, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, పాల్గొ ని .చిత్తూరు జిల్లా కు సంబంధించి వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వా రా 34,286 మహిళ సంఘాల లో ఉన్న 4,39,958మంది మహిళలకు సంబంధించి రూ.50.34 కోట్లు మెగా చెక్కును మహిళ సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడీలు డిఆర్డీఏ, మెప్మా, తులసి, రాధమ్మ, బ్యాంక్ మేనేజర్ హరిష్, మహిళ సంక్షేమ జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్పరసన్ భారతి,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలను ప్రోత్సహించిన ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు

- నియోజకవర్గ పరిశీలికులు గాజుల ఖాదర్ బాష

కుప్పం, ఆగస్టు 11, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించిచంద్రబాబు నాయుడు హయాంలో నిర్మించిన షాదీ ఖానాను అడ్డగోలుగా మూసివేసి కాంప్లెక్స్ నిర్మించి దోచుకుంటున్న వైసీపీ నాయకుడుఎటువంటి ఉత్తర్వులు లేకుండా కుప్పం వైసిపి నాయకులు షాది ఖానా కిటికీలను మూసివేసి కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్న అలాగే చాలామంది దగ్గర ఎటువంటి రసీదులు ఇవ్వకుండా కాంప్లెక్స్ నిర్మించి ఇస్తానని లక్షలాది రూపాయలు వైసిపి నాయకులు వసూలు చేశారని కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల. ఖాదర్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం నాడు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ ఆధ్వర్యంలో షాదీ మహల్ ముందర అక్రమ కట్టడాలను ఆపి స్థలం మొత్తం షాదీ ఖానాకే కేటాయించాలని పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మైనార్టీ సోదరులు ధర్నా కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూచంద్రబాబు నాయుడు గారు చాలామంది ముస్లింలు పేదవారు కాబట్టి వివాహాలు జరుపుకోవా లంటే ప్రైవేట్ షాదీ ఖానాలలో వేల రూపాయలు ఇవ్వాలని పేద ముస్లింలు చాలామంది ఇవ్వలేని పరిస్థితి అని ఆలోచించి వారి కొరకు కుప్పం నడిబొడ్డున మరియు రామకుప్పం నందు అన్ని వసతులు కలిగిన షాదీ ఖానాలు నిర్మిస్తే రామకుప్పం లో ఉన్న షాదీ ఖానాఇప్పుడు అసాంఘిక కార్యక్రమాల అడ్డగా మారిందని కుప్పం నడిబొడ్డున ఉన్న షాదీఖానా వైసిపి నాయకులు కిటికీలను మూసివేసి అక్కడ కాంప్లెక్స్ నిర్మించేందుకు సిద్ధమయ్యి మరియు మాయమాటలు. చెప్పి వారికి కాంప్లెక్స్ ఇస్తామని ఒక్కొక్కరి దగ్గర మూడు లక్షలు ఐదు లక్షలు రూపాయలు వసూలు చేయడం జరిగిందని తీవ్రంగా దుయ్యబ ట్టారుఇంత జరుగుతున్నా కూడా స్థానిక మండల రెవెన్యూ అధికారి గాని రెవెన్యూ డివిజనల్ అధికారి గాని నోరు మెదకపోవడం దీన్ని బట్టి చూస్తే వైసీపీ నాయకులకు తలొగ్గి పనిచేస్తున్నారనే విషయం అర్థమవుతుంది అన్నారు నరసరావుపేటలో మసీదు కాంప్లెక్స్ స్థలాన్ని వైసీపీ నాయకుడు కబ్జా చేసుకునేందుకు సిద్ధపడగా ఇది తప్పని ఐదు పూటల నమాజ్ చదువుకునే ఇబ్రహీం ఖండించినందుకు అతనిని అందరూ చూస్తుండగానే ప్రధాన రోడ్డు నందు వైసిపి నాయకులు అతి క్రూరంగా నరకడం జరిగిందన్నారుమసీదుల విషయాల్లో కూడా వైసిపి నాయకులు తలదూరుస్తున్న కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గానీ మరియు వారి నాయకులు గాని నోరు మెదకపోవడం దీనిని బట్టి ముస్లింలపై జగన్మోహన్ రెడ్డి కి ఎంత ప్రేమ ఉన్నదన్న విషయం స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు.వెంటనే షాది ఖానాకుకిటికీలు మూసివేసి కాంప్లెక్స్ నిర్మిస్తున్న దానిని వెంటనే తొలగించాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మైనార్టీ సోదరులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మునాఫ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ మరియు ఆన్సర్ కంగుంది పార్టీ అధ్యక్షులు షరీఫ్ డీకేపల్లి మైనార్టీ అధ్యక్షుడు నబి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి గని మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పం పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షులు ఉమర్ ఖలీల్ ఇస్మాయిల్ జాలు తదితరులు పాల్గొన్నారు.

నా మట్టి- నాదేశం దేశానికి గర్వకారణం

- ఎంపీడీవో నాగరాజు

ఐరాల, ఆగస్టు 11, మనం న్యూస్: నా మట్టి- నా దేశం కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవడం మంచి పరిణామం అని ఎంపీడీవో నాగరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నా మట్టి నా దేశంసూపాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేశ సమగ్రతను, స్వాతంత్ర సమరయోధులను వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగరాజు, ఏపీఓ సంధ్య రాణి, డిడిఓ ప్రమీళ, హెచ్ ఏం అరుణ్ కుమార్, సచివాలయం సిబ్బంది, నాయకులు ప్రభాకర్ రెడ్డి, మును స్వామి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, జయచంద్ర, చంద్ర పలువురు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఉచిత వైద్య శిబిరం

కాణిపాకం, ఆగస్టు 11, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఈరోజు డాక్టర్ కేర్ హోమియోపతి తిరుపతి వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది, ఈ వైద్య శిబిరమును ప్రారంభించిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, మరియు ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినది, భక్తులకు మరియు పరిసర గ్రామస్తులకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ రంగస్వామి, హోమియోపతి డాక్టర్లు అనిల్ కుమార్ , డాక్టర్ హైమాగని, తదితరులు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో ఎస్పీ రిశాంత్ రెడ్డి

కాణిపాకం, ఆగస్టు 11, మనం న్యూస్ : శ్రీ స్వామివారిని దర్శించుకున్న చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి , ఐ.పీ.ఎస్ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఈ.వో వెంకటేశు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఏఈవో కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాలి

- ఐరాల మండలం పుల్లూరు పంచాయతీ
- నా భూమి నా దేశం శిలా పథకం వద్ద
- ప్రధానమంత్రి పిలుపుమేరకు మేరీ మాటి

పుల్లూరు, ఆగస్టు 11, మనం న్యూస్: మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో దేశభక్తిని ఏర్పాటు చేయాలని మట్టపల్లి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పుల్లూరు పంచాయతీ నందు మాభూమి నాదేశం శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఐరాల మండలం సచివాలయాల కన్వీనర్ మట్టపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని గ్రామపంచాయతీలో మొక్కలు నాటి వాటిని ఉపాధి హామీ నిధులతో పెంచాలన్నారు అన్ని గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేయాలన్నారు అనంతరం ప్రజా ప్రతినిధులతో అభివృద్ధి చెందిన భారతదేశంలో నిర్మించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని వలసవాద మానవత్వ జాడను నా నుండి తొలగిస్తానని దేశం యొక్క ఐక్యత ఐక్యమత్యం కోసం కృషి చేస్తానని మన దేశం కోసం పోరాడిన త్యాగ వీరులను గౌరవిస్తావని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రతిజ్ఞ చేశారు అనంతరం గ్రామంలో ఉన్న టువంటి ఎక్స్ ఆర్మీ జవాన్లను పంచాయతీ సర్పంచ్ మునిరత్నం పంచాయతీ కార్యదర్శి జవాన్లను పూలహారాలతో దుశ్శాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచా యతీలోని వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనుల పూజలో పాల్గొన్న టీటీడీ చైర్మన్

తిరుమల, ఆగస్ట్ 11, మనం న్యూస్: తిరుమలలోని శ్రీవేంకటేశ్వర మ్యూజియం అభివృద్ధి పనులకు శుక్రవారం నిర్వహించిన పూజల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి పాల్గొన్నారు. పూజలు చేసిన అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ దాదాపు 3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న విశాలమైన మ్యూజియాన్ని సందర్శకులను ఆకట్టుకునేలా ప్రపంచస్థాయి మ్యూజియంగా అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను, ఆలయ పురాతన సంప్రదాయాలు, సంస్కృతిని, చారిత్రక ప్రాముఖ్యతను యాత్రికులకు తెలియజేయడమే మ్యూజియం ప్రధాన లక్ష్యమన్నారు. యాత్రికులకు ఇక్కడ శ్రీవారి ఆలయ సందర్శన దివ్యానుభూతిని అందిస్తామన్నారు. విరాళం ప్రాతిపదికన రూ.145కోట్ల ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకు వచ్చినందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మ్యాప్ సిస్టమ్స్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 19 గ్యాలరీలు ఉన్నాయని, వాటిలో ఐదింటిని బెంగళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ రూ.20 కోట్లతో, మిగిలిన 14 గ్యాలరీలను టిసిఎస్ రూ. 125 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాయని చెప్పారు. ఈ పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మ్యూజియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో తిరువీధులు, తిరుమల ఆలయ అనుభూతి, వాహన సేవలు, స్వామివారి సేవలు, సప్తగిరుల గ్యాలరీలు ఉన్నాయని, వీటిని బెంగళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ సంస్థ వారు అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. మిగిలిన గ్యాలరీలను టిసిఎస్ సంస్థవారు ఆధునీకరణ చేస్తున్నారని వివరించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో శ్రీ వేంకటేశ్వరుడి రాతి విగ్రహాలు, కాంస్య విగ్రహాలు, దారు

విగ్రహాలు, అన్నమయ్య రాగి రేకులు, పురాతన నాణేల గ్యాలరీలు ఉన్నాయన్నారు. మొదటి ఫ్లోర్‌లో శ్రీవారి ఆలయ శిల్పకళా వైభవం, భక్తాగ్రేసరులు- వారి సేవలు, యుద్ధ పరికరాలు, సంగీత వాయిద్యాలు, పూజా సామగ్రి గ్యాలరీలు వంటి అనేక అద్భుతాలు కొలువుతీరి భక్తులను అబ్బురపరిచేలా తీర్చిదిద్దుతామన్నారు. రెండవ ఫ్లోర్లో విరాట్ పురుషుడు, బ్రహ్మ, మహేశ్వరులు, ఋగ్వేదం యజుర్వేదం గ్యాలరీలు ఉన్నాయని, మూడో ఫ్లోర్లో బ్రహ్మాండ గ్యాలరీ కొలువై ఉందని చెప్పారు. మ్యూజియం పైభాగంలో 17 పెద్ద గోపురాలు ఉన్నాయని, వీటిలో శ్రీ తాళ్లపాక అన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, శ్రీ పురందర దాస, శ్రీ రామానుజాచార్యులు, శ్రీ శంకరాచార్యులు, శ్రీ మధ్వాచార్యులు వంటి భక్తాగ్రేసరులతో పాటు రామాయణం, మహాభారతం, భగవద్గీత లాంటి మహాగ్రంథాలకు సంబంధించిన ఆసక్తికరమైన అంశాలను ప్రదర్శిస్తామని వివరించారు. మరుగున పడిన సనాతన ధార్మిక అంశాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు మ్యూజియం ఎంతగానో దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతకు ముందు టీటీడీ ఈవో ఎస్వీ మ్యూజియం నిర్మాణ ప్రణాళిక, డిజైన్ను డిస్ప్లే ద్వారా చైర్మన్కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, మ్యూజియం అధికారి కృష్ణారెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, చీఫ్ ఆడిట్ అధికారి శేష శైలేంద్ర, విజివోలు బాలిరెడ్డి, గిరిధరరావు, టిసిఎస్ సంస్థ నుండి భీంశేఖర్ ఇతర బృంద సభ్యులు, మ్యాప్ సిస్టమ్స్కు చెందిన సతీష్‌తో పాటు బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సద్గురు యోగి నారాయణ విగ్రహానికి స్థలంను కేటాయించండి

- బలిజ నాయకుల వినతి

కుప్పం, ఆగస్టు 11, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించికాలజ్ఞానం శ్రీ సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్టు వారు చేయువిన్నపము.మీయొక్క సొసైటీ వారికి సంభందించిన స్థలం ప్యాలెస్ రోడ్డునందుపార్కు వెనుక వున్న రోడ్డు నందు ఎమ్. ఎమ్. సిల్క్ షోరూం వద్ద కలదు. ఆ యొక్కస్థలమును కాలజ్ఞానిశ్రీ సద్గురు యోగినారయణ విగ్రహం ఏర్పాటు కొరకు మా ట్రస్టుకు ఇవ్వవలసినదిగా కోరారు.

ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ.1,00,000లు విరాళం

చంద్రగిరి, ఆగస్టు 11, మనం న్యూస్ : సత్య ప్రమాణాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం తిరుపతికి చెందిన శ్రద్ధ డెవలపర్స్ యజమాన్యం అమ్మవారికి రూ 1,00,000/లక్ష రూపాయల నగదు విరాళంగా ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డికు అందజేశారు, దాతలకు అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రద్ధ డెవలపర్స్ బి. కృష్ణమూర్తి, రాగిపాల బాలాజీ, ప్రకాష్ రెడ్డి, జి. వెంకటేశ్వర్లు, ఎల్లప్ప, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడుపల్లిలో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో సర్పంచ్

బంగారుపాలెం, ఆగస్టు 11, మనం న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం బంగారుపాలెం మండలంలోని జిల్లేడుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నా భూమి నా దేశం వనరుల వందనం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి భారతి. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నా భూమి. నా దేశం లో భాగముగా గ్రామాల్లో శుభ్రత ప్రస్తుత త్రాగు నీటి సమస్య చెట్లు నాటడే కార్యక్రమం మరెన్నో ప్రభుత్వం పథకాలు చేపడుతున్నామనఅన్నారు. ఇందులో భాగముగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న పథకాల్లో ఇది ఒక భాగమని సర్పంచి నా భూమి నా దేశం చేపడం ఎంతో గర్వకారంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వీఆర్వోలు వాలంటీర్లు ఫీల్ సిబ్బంది వేణు గోపాల్ రెడ్డి. పంచాయతీ వైయస్సార్ పార్టీ కన్వీనర్ భాను ప్రకాష్ రెడ్డి. అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పంచాయతీ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు

ఎగువ అమిలేపల్లిలో అక్కదేవతల పెద్దపూజ మహోత్సవం

గుర్రంకొండ, ఆగస్టు 11, మనం న్యూస్: గుర్రంకొండ మండలం ఎగువ అమిలేపల్లిలో అక్కదేవతలకు పచ్చ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ ఆంజనేయస్వామి వారికి అభిషేకం, ఆకుపూజ,సింధూరం పూజ నిర్వహించారు. నాగ దేవత విగ్రహాలు, మట్టి గుర్రాలు మేళతాళాలతో అత్యంత వైభవంగా ఊరేగించి అక్క దేవతల పచ్చ కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు తిరుపతి వ్యాస్త వ్యులు రెడ్డి ప్రసన్న,ఎం. రామారావు,పుంగనూరు కు చెందిన పి.సోమ శేఖర్ రెడ్డ్ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. అర్చకులుగా తరిగొండ వాస్తవ్యులు మయూరం శ్రీకృష్ణరాజుస్వామి,రాయదుర్గం లక్ష్మీ కాంత శర్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమం ప్రజల సహకారంతో కె.జీవన్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.

ప్రజల్లో దేశభక్తిని పెంపొందిద్దాం

- ఏపిఓ కల్యాణి

పాకాల, ఆగస్ట్ 11, మనం న్యూస్: ప్రజల్లో దేశభక్తిని పెంపొం దిద్దాం అని ఎపిఓ కల్యాణి అన్నారు. శుక్రవారం పాకాల మండలం లోని దామల చెరువు, ఈ. పాలగుట్టపల్లి, వల్లివేడు, మొగరాల, టీటీపల్లి పంచాయతీ లలో నామట్టి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్మించిన స్థూపాలను ఏపీఓ కల్యాణి ఆవిష్కరించారు. జండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ దేశం కోసం పోరాడుతున్న సైనికులను గౌరవించడం మన భాద్యత అని కొనియాడారు.స్థానికుల చేత చెట్లను నాటించారు. జాతీయ జెండాను చేతభూనిప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈసి ఈశ్వర్ రెడ్డి, టిఏలు బాలకృష్ణ రెడ్డి, ఫీల్ అసిస్టెంట్ లు దయ, మునిలక్ష్మి, స్థానిక నాయకులు కేశవులు రెడ్డి,సచివాలయం సిబ్బంది సుధీర్ ప్రజలు పాల్గొన్నారు.

పులిమడుగులో భూమి తగాదాలు.. ఇరు వర్గాల ఘర్షణ

- ఇరు వర్గాలపై కేసు నమోదు..

బంగారుపాలెం, ఆగస్టు 11, మనం న్యూస్ :బంగారుపాలెం మండలంలోని వెల్తురు చేరు పంచాయతీ గ్రామపంచా వెలుతురు చేను గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న పులిమడుగు గ్రామంలో ఇరు వర్గాల ఘర్షణలు ఇరువురికి గాయాలయింది. వాహనం ద్వారా 108 వాహనం ద్వారా బంగారు పాల్యం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి ఇరు వర్గాల పైన కేసు నమోదు చేసినట్లు బంగారు పాలెం పోలీసులు తెలిపారు. ఇరువర్గాల్లో సులోచన 46. భర్త కిష్టయ్య. సుందర్ రాజా 67. తండ్రి చిన్నస్వామి. వీరిపై అదే గ్రామానికి చెందిన మునిరత్నం. అర్జున. అన్నామలై. సురేష. విజయ్ మరి కొంతమంది వ్యక్తులు వారి ఇరువురిపై దాడి చేసి గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడిన వారిని బంగారుపాలెం ప్రభుత్వ ధరించి చికిత్స నిమిత్తం మురుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వైసిపి తొత్తులుగా అధికార యంత్రాంగం

- గాలి మురళి నాయుడు

శ్రీకాళహస్తి, ఆగస్టు 11, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం పెన్నలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికల్లో భాగంగా నోటిఫికేషన్ వెలువడిన సందర్భంలో నిన్నటి దినం గురువారం నామినేషన్ ప్రక్రియ ముగియడంతో తెలుగుదేశం పార్టీ తరపున తెడ్లపల్లి విజయ, మెరిమి రాజమ్మ ఇద్దరూ నామినేషన్లు వేయగా, ఈరోజు స్క్రుటిని ఉండగా హాజరు అవ్వడానికి వెళ్ళిన సర్పంచ్ అభ్యర్థులను మరియు న్యాయవాదిని కూడా అనుమతించకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గగ్గోలు పెట్టి తమ అభ్యర్థులను అనుమతించాలని కోరినా ఈ అధికార యంత్రాంగం అటు పోలీసులు అడుగడుగునా ఇబ్బందులకు గురి చేసినా కార్యాలయంలోనికి ప్రవేశించినప్పటికీ ఏకపక్షంగా గతంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో చేసిన అవినీతి తీర్పే శిరో ధార్యమైంది. ఆర్ఓ మీ యొక్క నామినేషన్లు చల్లవని చెప్పడం విడ్డూరంగా ఉందని అభ్యర్థులు మొరపెట్టుకున్నా వారి మాటలను పెడచెవిన పెట్టి ఏకగ్రీవంగా ప్రకటించడం సిగ్గుచేటని దీనిపై ఆర్డిఓ కోర్టుకు అప్పీలు కు వెళతామని అధికార పార్టీకి ఒక తీర్పు ప్రతిపక్ష పార్టీకి ఒక తీర్పును వెలువరించడం దారుణమని అధికార యంత్రాంగం పూర్తిగా అధికార పార్టీకి దాసోహమైందని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం. వచ్చిన వెంటనే అవినీతి అధికారులను గుర్తించి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

టిడిపి అభ్యర్థులు నామినేషన్లు తిరస్కరణపై

ఎన్నికల అధికారిపై టిడిపి నేతలు ఆగ్రహం

రామకుప్పం, ఆగస్టు 11, మనం న్యూస్ : రామకుప్పం మండలం 89 పెద్దూరు పంచాయతీ ఆరవ వార్డు ఉప ఎన్నికకు టి.డి.పిదారులు సెల్వం మణికంఠలు దాఖలు చేసిన నామినేషన్లను శుక్రవారం తిరస్కరించడంపై టిడిపి నేతలు ఎన్నికల అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకుల ఒత్తిడి లకు తలొగ్గి ఎటువంటి పొరబాటులు లేకున్నా వారి వారి నామినేషన్లు ఎలా తొలగిస్తారని ఎన్నికల అధికారిని నిలదీశారు. నామినేషన్లు తిరస్కరణకు గల కారణాలను రాతపూర్వకంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నామినేషన్ లు తిరస్కరించేందుకు గల కారణాలను చెప్పాలని పలుసార్లు వారు ప్రశ్నించిన ఆయన మిన్నకుండిపోయారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగి తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు ఎందుకు తిరస్కరించారని మండిపడ్డారు. టిడిపి నేతల తీవ్ర ఒత్తిడితో ఎన్నికల అధికారి గంటతరువాత అభ్యర్థులు తమకు అర్జీ పెట్టుకుంటే తిరస్కరణకు గల కారణాలతో పత్రాలు ఇస్తామని తెలిపారు.తర్వాత అభ్యర్థులకు నామినేషన్లు తిరస్కరణకు గల కారణాలు తెలుపుతూ లిఖితపూర్వక కాగితాలను అందజేశారు దీంతో టిడిపి నేతలు అక్కడ నుంచి వెళ్లిపోయారు. టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునుస్వామి పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అధికారి అధికార పార్టీ ఒత్తిళ్లతో తమ అభ్యర్థుల నామినేషన్లను అకారణంగా తిరస్కరించారన్నారు టి. డి. పి అభ్యర్థులు నామినేషన్ పత్రాల్లో రాసిన విదంగా. వైసీపీ మద్దతుదారులు సైతం అదేవిధంగా చేశారన్నారు. కానీ తమ పార్టీ మద్దతుదారుల నామినేషన్లను తిరస్కరించేందుకు ఎటువంటి కారణాలు లేకపోవడంతో అన్ని గడులలో నిల్ అని రాయలేదని అందుకే సెల్వం మణికంఠ నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి చెప్పారన్నారు. పార్టీ మద్దతుదారుల నామినేషన్ పత్రాల్లో కూడా అన్ని గడు లకు కలిపి నిల్ రాసి, ఏటవాలు గీత లు వేసి ఉన్నారన్నారు.అయితే తమ మద్దతు దారుల నామినేషన్లను తిరస్కరించే ఉద్దేశంతో వారే నామినేషన్ పత్రాలలో గడులలో నిల్ రాయించారన్నారు. నిల్ అని గడుల్లో రాయిం చినప్పటికీ ఆ పత్రాల్లో ఏటవాలు గీతలు ఉండటమే ఇందుకు నిదర్శన మన్నారు. దీనిపై తాము ఆర్డీవోకు అప్పీల్ చేస్తామన్నారు. వైసీపీ నేతలు ఓటమి భయంతో కుట్రపూరితంగా తమ అభ్యర్థుల నామినేషన్ పత్రాల ను ఎన్నికల అధికారి చే తిరస్కరింపజేశారని ధ్వజమెత్తారు. ప్రజా క్షేత్రంలో ఎన్నికలలో పోరాడాలని కుట్రపూరితంగా తిరస్కరింపజేసి ఏకగ్రీవం చేసుకోవాలని వై. సి. పి నేతలు ప్రయత్నించడం జరిగిందన్నారు

ద్రావిడా విశ్వ విద్యాలయంలో తమిళ వ్యాకారణంపై ప్రత్యేక ఉపన్యాసం

కుప్పం, ఆగస్టు 11, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ విభాగం ఆచార్య టి.విష్ణుకుమరన్ ఆధ్వర్యంలో తమిళ వ్యాకరణంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీలంక దేశానికి చెందిన ఇలక్కణం'' పత్రిక ఎడిటర్ యువరాజ్ విచ్చేసి ప్రసంగిస్తూ... వ్యాకరణం చదివడం కష్టతరమైంది కాదని ఆయన అన్నారు. విద్యార్థులకు చాలా శ్రద్ధగా వ్యాకరణాన్ని బోధిస్తే చక్కగా నేర్చుకుంటారని అనేక ఉదాహరణలతో సహా వివరిం చారు. వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యా ర్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన యువరాజ్ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు,పి ఆర్ ఓదుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ

శ్రీకాళహస్తి, ఆగస్టు 11, మనం న్యూస్ : పట్టణంలోని పదవ వార్డులో శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల తో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ మిన్నల్ రవి ఆధ్వర్యంలో టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో లో మహిళలకుకల్పించిన జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితముగా ఇవ్వడం, ఇంటికి కొళాయి కనెక్షన్ ఉచితంగా ఇవ్వడము, 18 సంవత్సరం నుండి 59 సంవత్సరంల వరకు 1500 రూపాయలు నెల నెల ఉచితముగా ఇవ్వడము, వ్యవసాయదారునికి సంవత్సరమునకురూ 20, 000 ఉచితంగా ఇవ్వడములాంటి సంక్షేమ పథకాలను వివరించారు. మహా శక్తి పేరిట కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి మహిళలకు కల్పిస్తున్న టువంటి సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమం మాజీ కౌన్సిలర్ అనిత, మల్లీశ్వరి, శ్రీలక్ష్మి,సరోజనమ్మ, సుజాత,చంద్ర కల,నందు పదవ వార్డు ఇంచార్జ్ మస్తాన్ ,షాకీర్ ఆలీ, సతీష్ ,రమేష్, భాష, మహిళలు పాల్గొన్నారు.

జంజం పవిత్ర జలాన్ని అందుకున్న మంత్రి పెద్దిరెడ్డి

తిరుపతి, ఆగస్టు 11, మనం న్యూస్: పవిత్ర మక్కా మదీనాలనుంచి తీసుకుని వచ్చే జంజం జలమంటే తనకెంతో ఇష్టమని రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు . ఈరోజు ఉదయం తిరుపతి పట్టణంలోని అయన గృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు పుంగనూరు ఖాదర్ బాషా ఇటీవలనే హజ్ యాత్రకు వెళ్ళి ఆయనకోసం పవిత్ర జం జం జలాన్ని , ఖర్జూరాలను తీసుకుని వచ్చి అందించారు . ప్రతి సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లిన మిత్రులకు చెప్పి మరీ పవిత్ర హజ్ బహుమతులను తెప్పించుకుంటానని మంత్రి వెల్లడించారు . ఈ సారి తన ప్రియ శిష్యుడు ఖాదర్ తనకోసం పవిత్ర బహుమతులను తీసికుని రావటం సంతోషకరమన్నారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు పుంగనూరు ఖాదర్ బాషా మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక చేయూత , యాత్రికులకు సౌకర్యాల కల్పన అనేక మంది ప్రశంస లు అందుకున్నాయన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటి చైర్మన్ బద్వేల్ గౌసల్ ఆజామ్ నేతృత్వంలో తమ సభ్యుల సమూ హం అనేక సేవలందించామన్నారు. ఈ కార్యక్రమంలొ ఫారూఖ్ , సిద్ధిక్ , అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి నియోజకవర్గం అభివృద్ధికి అందరం కలిసి సాగుదాం

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- సమస్యలు అన్ని పరిష్కరించాలి
- జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మనూరు జయరాం



సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, మనం ప్రతినిధి: కులమత రాజ కీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, దీన్ని గుర్తించి అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్లోనే స్పందన సమావేశం మందిరంలో కదిరి శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, కదిరి శాసనసభ్యులు సిద్ధారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ రమణారెడ్డి, ఇంచార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, మున్సిపాలిటీ చైర్మన్ ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆ శాఖల డిఈలు, ఏఈ, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరామ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు నవరత్న పథకాల ద్వారా అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు సంక్షేమం. అభివృద్ధి ఎంత ముఖ్యమో అవినీతి రహిత పాలన కూడా కూడా అంతే ముఖ్యమన్నారు.నియోజకవర్గాన్ని ఏ రకంగా అభివృద్ధి చేశాము, మరింత అభివృద్ధి చేసేందుకు ఏమేం చేయాలి అనేదానిపై సమీక్ష నిర్వహించగా, పలు సమస్యల అధికారుల దష్టికి రావడం జరిగిందని, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే తాపత్రయపడుతున్నారని, అభివృద్ధి కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన సహకారాన్ని అందించాలన్నారు. ఎమ్మెల్యేకి తోడుగా ఉండి సమస్యలు అన్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కదిరి బైపాస్ రోడ్డు సంబంధించిన భూసేకరణ, గాండ్లపెంట నందు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము. కూట గల ఆర్ఓబి పెండింగ్పై, మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ పై, పట్నంచెరువు నందు చేపలు పెంపకంపై, నియోజకవర్గంలో ఏడు కొత్తహౌ విద్యుత్సబ్ స్టేషన్లు, భూ పంపిణీ, కదిరి మండలంలో దిగ్గవాయిపల్లి గ్రామం నందు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై, కదిరి మండలంలోని కుమ్మర వాండ్ల పల్లి గ్రామ పంచాయతీ నందు ఇళ్ల పట్టాల పెండింగ్ పై, కదిరి మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు లేనిహౌ నిరుపేదలను గుర్తించి 90 రోజుల్లో కార్యక్రమం అమలపై పలు అంశాలపై చర్చించారు, నియోజకవర్గంలో ఇసుకల రీచులు ఏర్పాటు చేయడానికి ఆయా మండలాల తాసిల్దార్ ఆధ్వర్యంలో ఇసుక రేణువులు గుర్తించడానికి మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకొని, ఇసుకహౌ రీచులు ద్వారా ఆయా మండలాలలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మించడానికి ఇసుక కొరత రాకుండా చర్యలు చేపట్టాలని మంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో వేగవంతంగా పురోగతి చూపించాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ రకాల సమస్యలు, అభివృద్ధి పనులపై జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఎమ్మెల్యే అందించిన సూచనలు, సలహాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారానికి కషి చేయాలన్నారు. కదిరి బైపాస్ రోడ్డుకు సంబంధించిన భూ సేకరణ పై కదిరి ఆర్డీవో, సంబంధిత తాసిల్దారు సమగ్ర పరివేక్షణ జరిపి నివేదికలు జిల్లా సంయుక్త కలెక్టర్ అందజేయాలని తెలిపారు, ప్రభుత్వానికి అవార్డు కొరకు ప్రతిపాదనలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా ప్రభుత్వ భూమి అన్యాకతం కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో భూమి లేని నిరుపేదలను 2740 గుర్తించి, 3855 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి అసైన్మెంట్ కమిటీ ఆమోదం తెలిపిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17వ తేదీ నుండిహౌ19వ తేదీ వరకు నియోజక వర్గంలో భూ సేకరణ అంశాలపై సమగ్రంగా చర్చించి క్షేత్రస్థాయిలో తిరిగి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు 1500 కోట్లు రూపాయలు పలు అభివృద్ధి పనులు చేపట్టాం. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో ఇసుక సమస్య ఉన్నదని తెలిపారు. ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు భవన నిర్మాణాలు పూర్తి దశలో ఉన్నాయని వాటికి రావలసిన బిల్లులు సంబంధిత అధికారులు అప్లోడ్ చేయలేదని బిల్లులు మంజూరు చేయవలసిందిగా తెలిపారు. నియోజకవర్గంలో నూతన 33/11 విద్యుత్ కెవి సబ్ స్టేషన్ నిర్మించాలని తలుపుల మండలం ఒకటి. బి.కొత్తపల్లి 2, గుండ్ల వారి పల్లి మూడు తెలిపారు. యుఎల్బి, యుడిఎ శాంక్షన్ అయిన గహాలను 4798 గహాలను మంజూరు చేయాలని తెలిపారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ ద్వారా గాండ్ల పెంట నందు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 49 కోట్ల రూపాయలతో అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ జరిగిందని తెలిపారు. త్వరలో జీవో వచ్చే విధంగా సంబంధిత అధికారులు కషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజనేయులు, డిఎంహెచ్ఓ డా.కష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్ భాష, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, సివిల్ సప్లై అధికారి. హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, డిఎస్ఓ వంశీకష్ణ, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, మున్సిపల్ ఏఈ మురళి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆ శాఖల డిఈలు, ఏఈ, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

- నిధులు లేక సమస్యలు తీర్చలేక పోతున్నాం : సర్పంచ్లు

సోమందేపల్లి, ఆగష్టు 11, మనంన్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం అధ్యక్షతన ఎంపీడీవో వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మండల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను సభ దష్టికి తీసుకువచ్చారు. మండల వ్యాప్తంగా సచివాలయాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు కేవలం సచివాలయంలో బయోమెట్రిక్ వేసి గ్రామాలలేకి వెళ్లడం లేదని పలువురు అనారోగ్యాల పాలవుతున్న మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో ఆశ్రయిస్తున్నారని సభా దష్టికి తీసుకువెళ్లారు. మండల పరిధిలోని భూసాయగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేవు నీటి వస్తలేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానిక సర్పంచ్ తెలియజేశారు. గుడిపల్లి గ్రామ సచివాలయానికి లైన్ మెన్, ఎనర్జీ అసిస్టెంట్ లేదని నాలుగు సమావేశాలు నుండి ఏ ఈ దష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని విద్యుత్ సమస్యల తోతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కనీసం ఎనర్జీ అసిస్టెంట్ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ తెలిపారు. పంచాయతీలో సమస్యలు ఏర్పడినప్పుడు అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని బ్రహ్మసముద్రం సర్పంచ్ పరందామ తెలిపారు. పంచాయతీలో వర్షాలు లేక నీటి బోర్లు పనిచేయడం లేదని, మురుగునీటి కాలువలు, రోడ్లు, కనీస వసతులు తీర్చడానికి పంచాయతీలలో చిల్లి గవ్వ కూడా లేకుండా పోయిందని, గతంలో వచ్చిన 15వ ఆర్థిక సంఘ నిధులు మొత్తం డబ్బును కరెంట్ బిల్లులకే సరి చేశారని, పంచాయతీలలో కనీస వసతులు తీర్చడానికి మండల పరిషత్, జిల్లా పరిషత్తుల నుండి గ్రాంట్లు కేటాయించాలని సర్పంచులు సభ దష్టికి తీసుకువచ్చారు. జడ్పిటిసి డిసి అశోక్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుండి మనకు ఎటువంటి గ్రాంట్లు కేటాయించ లేదని త్వరలో జరిగే జిల్లా పరిషత్ సమావేశాల్లో ఈ విషయాన్ని జిల్లా పరిషత్ దష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎంపీపీ గంగమ్మ వెంకటరత్న మాట్లాడుతూ పంచాయతీ సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని కషి చేస్తామని, మనకు అందుబాటులో ఉన్న నిధులను ఉపయోగించి గ్రామాల్లో నీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ నక్కలగుట్టలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు అనధికారికంగా కబ్జా చేసి ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని వీరిని అడ్డుకొని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని తాసిల్దార్ సురేష్ కుమార్కు తెలియజేశారు. సమావేశంలో ప్రజా సమస్యలతో సర్పంచులు, అధికారులు, పాలకవర్గం విమర్శలతో సమావేశం రసా బసగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయ నాయక్, మండల వ్యవసాయ అధికారి కవిత రాణి, యుఓఆర్డి నాగరాజు రావ్, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, సర్పంచులు గంగాదేవి నరసింహారెడ్డి, గిరిజమ్మ నాగరాజు రావ్, పరంధామ, రామాంజనేయులు, సోమశేఖర్, అంజి నాయక్, కిష్టప్ప, ఎంపీటీసీలు పూజారి ఈశ్వరయ్య, నాగప్ప, నందిని, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళ బలవన్మరణం

- కట్లాటపల్లిలో అలుముకున్న విషాదం

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 11, మనం న్యూస్ : ఉరి వేసుకుని ఓ మహిళ బలవన్మరణం చెందింది. మహిళ ఆత్మహత్యతో కట్లాటపల్లిలో విషాదం అలుముకుంది.రెండు మాసాల క్రితం కొడుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకనే, తల్లి ఆత్మ హత్య చేసుకున్న విషాదకర ఘటన అన్నమయ్య జిల్లా మదనపల్లిలో శుక్రవారం వెలుగు చూసింది. ఇందుకు సంబందించి మదనపల్లి రూరల్ ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి... మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీ, కాట్లాటపల్లికి చెందిన ఓబుల్ రెడ్డి భార్య రవణమ్మ (45) గురువారం అర్ధరాత్రి తను ఉంటున్న ఇంట్లోనే చీరతో మోల్డింగ్ కమ్మికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందింది. శుక్రవారం ఉదయం నిద్రలేచి గమనించిన కుటుంబీకులు ఆమె ఉరి వేసుకుని ఉండటం చూసి వెంటనే ఉరి నుంచి తప్పించి కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా ఆమె కొడుకు కిరణ్ కుమార్ రెడ్డి రెండు నెలల క్రితమే ఊరేసుకునే చనిపోయారు. కొడుకు లేకపోవడం,, భర్త అనారోగ్యంతో బాధపడుతుండడం, పెళ్ళీడుకు వచ్చిన కూతుళ్లతో ఆమె జీవితం నరక ప్రయంగా మారింది. దీంతో జీవితంపై విరక్తితో బలవన్మరణం చెందినట్లు తెలస్తోంది. ఘటన సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై వెంకటేష్ మృతదేహాన్ని పరిశీలించి పంచినామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ యువరాజ్

వికోట, ఆగస్ట్ 11, మనం న్యూస్ : ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం గ్రామ సచివాలయం వద్ద ఎంపీపీ యువరాజ్ అధ్యక్షతన అమరవీరుల శిలా ఫలకం నిర్మించి అమరవీరులకు అంకితం చేశారు. పంచప్రాణ ప్రతిష్ట చేశారు. వసుధకు వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమిమ్ ఖాన్, మండల సచివాలయ కన్వీనర్ కిషోర్ రెడ్డి ,ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ నాగరాజు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధియే ముఖ్యమంత్రి ధ్యేయం

- నియోజకవర్గ ఇంచార్జ్ టి.యన్ దీపిక వేణురెడ్డి

హిందూపురం రూరల్ ఆగస్టు 11, మనం న్యూస్: డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరుగుచున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిచే ప్రత్యక్ష ప్రసారం ద్వారా మున్సిపల్ కార్యాలయం నందు జరుగుచున్న స్వయం సహాయక సంఘాలకు 4వ విడత వైయస్సార్ సున్నా వడ్డీ నిధులు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ టి.యన్ దీపిక వేణురెడ్డి శుక్రవారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద మొదటి సంవత్సరం(2019-20) గాను 1861 సంఘాలకు రూ.3.00 కోట్లు, రెండవ సంవత్సరం (2020-21) గాను 2076 సంఘాలకు రూ. 2.43 కోట్లు, మూడవ సంవత్సరం (2021-22) గాను 2169 సంఘాలకు రూ 3.20 కోట్లు, నాలుగవ సంవత్సరం (2022-23) గాను 2237 సంఘాలకు రూ 3.85 కోట్లు మంజూరు చేయడం హర్షిస్తున్నావన్నారు. మొత్తం నాలుగు సంవత్సరాలకు హిందూపురం మున్సిపాలిటీకీ వైయస్ ఆర్ సున్నా వడ్డీ క్రింద రూ.12.49 కోట్ల మంజూరు చేసినారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో మహిళా అభివద్ధియే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి,జబివుల్ల ,కౌన్సిలర్లు శివ,ఆసిఫ్,షాజియా, పార్వతీ నాగరాజు, గిరి, మల్లికార్జున, మణి నాగరాజు, మల్లికార్జునగౌడ్, పి. రాధమ్మ, నాగేంద్రబాబు,రోషన్ అలీ, రామచంద్ర, నాగేంద్రమ్మ, సునీత వెంకటేష్ రెడ్డి, చిన్నమ్మ, వైయస్సార్సీపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి వార్డు ఇంచార్జ్ కవిత, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, వైయస్సార్సీపి పట్టణ మహిళ అధ్యక్షురాలు నాగమణి, తిమ్మరెడ్డి, రాంమూర్తి, రవీంద్రుడు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

క్షయరోగ నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

- డా. చిత్ర వర్నేకర్

బళ్లారి, ఆగస్టు 11, మనం ప్రతినిధి: సమాజం నుండి క్షయరోగ నిర్మూలనకు, సమిష్టి కషి ఎంతో అవసరమని రూపన గుడి, ఆరోగ్య సముదాయ కేంద్రం, డాక్టర్ చిత్ర వరునేకర్ పేర్కొన్నారు. తాలూకా పరిధిలోని వైభూది గ్రామపంచాయతీ కార్యాలయంలో క్షయరోగా నిర్మూలన ఆందోళన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. గతంలో క్షయరోగం అంటే ఒక మారణాంతకమైనటువంటి వ్యాధి అని ఉండేదని కానీ ఇటుకల వాయిద్య రంగంలో చోటు చేసుకున్న పరిణామాల కారణంగా క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చు అన్నారు. ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజలు సంఘ సంస్థలు సేవా సంస్థలు సమిష్టిగా కలిసి పని చేసిన నాడు శయరోగనకు అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు, సభ్యులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

పెనుకొండ, ఆగష్టు 11, మనం న్యూస్: స్థానిక మండలం నందు ఎరువుల దుకాణాలను ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు కష్ణయ్య శుక్రవారం మన గ్రోమోర్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, రాజేశ్వరి ట్రేడర్స్, శివసాయి ట్రేడర్స్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు వ్యవసాయ సహాయ సంచాలకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. శంకర నాయక్ విస్తరణాధికారి యం. అశోక్ కుమార్ పాల్గొన్నారు.

అనారోగ్యం తాళలేక ఉరేసుకుని డ్రైవర్ ఆత్మహత్య

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 11, మనం న్యూస్ : అనారోగ్యం తాళలేక డ్రైవర్ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి మదనపల్లి రూరల్ ఎస్సై వెంకటేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మొలకల చెరువు మండలం, మద్దినాయని పల్లికి చెందిన రామయ్య కుమారుడు చలపతి(53) మదనపల్లి పట్టణం బాలాజీ నగర్లో అద్దె ఇంటిలో కాపురం ఉంటూ భార్య శంకరమ్మ తన ఇద్దరు పిల్లలను పోషించుకోవడానికి అంగళ్లు మిట్స్ కళాశాలలో బస్సు డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో చలపతి గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన చలపతి తన అత్తగారి ఊరైన మదనపల్లి మండలం, పోతబోలు పంచాయితీ, సిద్ధమ్మగారిపల్లికి వెళ్లి అక్కడ ఓ చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. ఘటన సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై వెంకటేష్ ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చరీకి పోస్టు మార్టం కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దేశభక్తిపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీ

శ్రీకాళహస్తి, ఆగస్టు 11, మనం న్యూస్ : జరగబోయే 77 వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం, యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్టర్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యములో శుక్రవారం స్థానిక కొత్తపేటలోని జిలా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు, దేశభక్తిపై వ్యాసరచన, నృత్య,పాటల, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రబాబు అధ్యక్షతన స్వాతంత్ర్యం దినోత్సవ వేడకలను పాఠశాల ఆవరణములో ఘనముగా నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర దేలస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈసందర్భముగ అయన మాట్లాడుతూ స్వాతంత్రం తెచ్చేందుకు ఎందరో నాయకులు వీరోచిత పోరాటాలు ఫలితమే స్వతంత్ర ఫలం అన్నారు. విద్యార్థి దశ నుండే దేశం పట్ల అవగాహన దేశభక్తి కలిగి ఉండాలనితెలిపారు. సందర్భంగా తెలిపారు, సిటిజన్స్ వెల్ ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్సి కోలా వేంకటేశ్వర రావు ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ క్రమంలో దేశ భక్తి నృత్యప్రదర్సనలు ఆహూతులను అలరించాయి.పోటీలో పాల్గొన్న బాలికలను ప్రతిభా పురస్కారములతో సత్కరించారు.కార్యక్రమములో సౌభాగ్య లక్ష్మి సౌదామిని నిర్మల గోపాలకృష్ణ రమణ స్వప్న సునీత భూలక్ష్మియంజీ బాలాజీ, కుసుమ గణేష్, గరికపాటి రమేష్, ఉదయ్ భాస్కర్ సుధాకర్ రావు, సుజాతమ్మ, వెంకాయమ్మ కోలా సంగీత రాధిక ప్రభాకర్ రెడ్డి ఇస్మాయిల్ పసుపులేటి విశ్వనాథం ఫకీర్ రెడ్డి మస్తాన్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

టయోటా రూమియన్ను విడుదల చేసిన టయోటా కిర్లోస్కర్ మోటార్

తిరుపతి, ఆగస్టు 11, మనం న్యూస్ : టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎమ్) దేశీయ విపణిలోకి సరికొత్త బహుళ వినియోగ వాహనం (ఏంపివీ) రుమియన్ ను స్థానిక రేణిగుంట రోడ్డులో ఉన్న షోరూమ్లో ఆవిష్కరించింది.ఇప్పటికే ఈ విభాగంలో కంపెనీకి 30 శాతానికి పైగా వాటా ఉంది.కొత్త వాహనం 7 సీట్లు,1.5 లీటర్ పెట్రోలు ఇంజిన్,5- స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ ఆటోమాటిక్ ట్రాన్స్ మిషన్స్ వస్తోంది అని. సీఏన్జీ వేరియంట్ కూడా లభ్యమవుతుంది అని అన్నారు.వాహన ధర, బుకింగ్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని కంపెనీ తెలిపింది అని. పెట్రోలుపై లీటరుకు 20.51 కి.మీ. సీఎన్జీపై కిలోకు 26.11 కి.మీ.చొప్పున మైలేజీ వస్తుందని సంస్థ వివరించిం ది అని తెలిపారు. రాబోయే పండగ సీజనులో ఈ మోడల్ కు మార్కెట్లోకి తీసుకొస్తామని టీకేఎమ్ వైస్ ప్రెసిడెంట్ (విక్రయాలు, వ్యూహాత్మక మార్కెటింగ్) అతుల్ సూద్ కూడా తెలిపారు. టయోటా, సుజుకీ మధ్య కుదిరిన అంతర్జాతీయ సహకార ఒప్పందం కింద రుమియన్ ను మారుతీ సుజుకీ ఉత్పత్తి చేసి, టీకేఎమ్ కు సరఫరా చేస్తుంది అని తెలిపారు.

మట్టి దారులన్నీ.. మంచి రహదారులుగా

డోన్ నియోజకవర్గంలోని పల్లెపల్లెకు మహర్దశ

- వెంగళాంపల్లి గ్రామంలో కొత్త రోడ్డు ప్రారంభం
- గ్రామ ప్రజలతో మమేకమై గ్రీవెన్స్ స్వీకరణ
- రెండు కిడ్నీలు కోల్పోయిన ఇద్దరు పోదొడ్డి గ్రామ చిన్నారులకు భరోసా
- వెంగళాంపల్లి చెరువు పర్యాటకాభివృద్ధి పనుల పరిశీలన
- ప్యాపిలి మండలంలో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్యాపిలి, ఆగస్ట్, 11మనం న్యూస్ : డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి దారులన్నీ మంచి రహదారులుగా మారుతున్నాయి. 40 ఏళ్లుగా రోడ్డు కోసం చేసిన వధా పోరాటం నేడు సీఎం జగన్ , మంత్రి బుగ్గన నాయకత్వంలో మహర్దశగా మారాయి. ప్యాపిలి మండలంలోని వెంగళాంపల్లి గ్రామంలో కొత్తగా 2 కి.మీ మేర రూ.కోటి నిధులతో నిర్మించిన రోడ్డును శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. నేషనల్ హైవే-44 నుంచి వేసిన దారిపై ఆ గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. రిబ్బన్ కటింగ్ తో రోడ్డును ప్రారంభించిన అనంతరం, దానికి సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి బుగ్గన ఆవిష్కరించారు. వెంగళాంపల్లిలో ''నా మట్టి-నా దేశం'' కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భాగ స్వామ్యమ య్యారు. త్యాగధనులను స్మరిస్తూ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ 'జనగణమన' జాతీయ గీతమాలపించారు. వెంగళాంపల్లిలోని వైఎస్ ఆర్సీపీ నాయకులు బాబు ఇంట్లో గ్రామస్థులను కలిసి వారితో ముచ్చటించి వారి గ్రీవెన్స్ ను స్వీకరించారు.అనంతరం వెంగళాంపల్లి గ్రామ సర్పంచ్ రంగస్వామి ఇంటికి మంత్రి బుగ్గన వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. గ్రామ మహిళలు కొందరు మౌలిక సదుపాయాలన్నీ చక్కగా పూర్తి చేస్తున్నారని, తాగునీటి సమస్య కూడా శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. 3 నెలల్లోగా అందరి సమస్య తీరి ఇంటింటికి నీరందిస్తామని మంత్రి వివరించారు. అంతకుముందు వెంగళాంపల్లి ఊరికి సమీపంలోని చెరువును పరిశీలించారు. రెండు కిడ్నీలు కోల్పోయిన పోదొడ్డి (పోతు దొడ్డి) గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన భరోసానిచ్చారు. ఇప్పటికే తల్లిదండ్రుల్ని కోల్పోవడం, పైగా వారి పిల్లలిద్దరి రెండు కిడ్నీలు కూడా పని చేయని పరిస్థితుల్లో ఉండడాన్ని ఆ చిన్నారుల అవ్వ మంత్రికి వివరించి కాపాడాలని వేడుకున్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రభుత్వం ద్వారా చికిత్సకు ఆదుకుంటామని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు. ఊరి బయట వెంగళాంపల్లి చెరువు వద్ద జరుగుతున్న పర్యాటక అభివద్ధి పనులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పర్యటించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని అక్కడ అధికారులను ఆదేశించారు. 68 చెరువులకు నీళ్లు నింపే పథకం ద్వారా ఈ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివద్ధి చేసిన చెరువులను త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతులమీదుగా నీరు నింపే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, ప్యాపిలి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంగళాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏవి సుబ్బారెడ్డి దారెటు ?

- నంద్యాల లేదా ఆళ్లగడ్డపై ఆశలు
- భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతు ఇవ్వాలన్న చంద్రబాబు
- అయోమయంలో ఏవి

కర్నూల్ ఆగస్టు 11 మనం బ్యూరో : నంద్యాల జిల్లాలో ప్రముఖ టిడిపి నేత ఏ వి సుబ్బారెడ్డి రాజకీయ భవితవ్యం డోలాయమానంగా మారింది.వచ్చే ఎన్నికల్లో నంద్యాల జిల్లాలోని నంద్యాల అసెంబ్లీ నుంచి గాని లేదా ఆళ్లగడ్డ అసెంబ్లీ నుంచి గాని టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఏవి సుబ్బారెడ్డి సిద్ధంగా ఉన్నారు. అయితే ఇటీవల అమరావతిలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన సూచనలు ఏవి సుబ్బారెడ్డికి షాక్ ఇచ్చింది. 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో నంద్యాల నుంచి పోటీ చేయనున్న భూమా బ్రహ్మానంద రెడ్డికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు సమాచారం. దీంతో నంద్యాల అసెంబ్లీలో పట్టు కలిగిన ఏవి సుబ్బారెడ్డి భవితవ్యం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా నంద్యాల పట్టణంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి నాయకులు ఏవి సుబ్బారెడ్డి మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఈ సంఘటన పోలీస్ కేసు వరకు వెళ్లడం, అఖిలప్రియ జైలుకు వెళ్లడం కూడా జరిగింది.దీంతో ఏవి సుబ్బారెడ్డి ,అఖిలప్రియ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. అఖిలప్రియను రాజకీయంగా దెబ్బకొట్టేందుకు అటు ఆళ్లగడ్డ నుండి ని ఇటు నంద్యాల నుండి గాని పోటీ చేయాలన్న ఏవి సుబ్బారెడ్డి ఆశలు ప్రస్తుతానికి నిరాశగానే మారాయి. ఈ రెండు నియోజకవర్గాలలో సుబ్బారెడ్డి తన వర్గాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. అయిన ప్పటికీ ఎమ్మెల్యే టికెట్ దక్కుతుందా లేదా అన్న అనుమానానికి చంద్రబాబు ప్రకటనతో స్పష్టమైనది. అయితే ఎమ్మెల్యే టికెట్ దక్కకపోతే భవిష్యత్తులో ఏదో ఒక నామినేటెడ్ పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. టిడిపిలో ఎలాంటి పదవులు లభించకపోతే వైయస్సార్సీపిలో చేరడమే మంచిది అన్న అభిప్రాయాన్ని అనుచర వర్గం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది . వైసీపీ అధిష్టాన వర్గం కూడా ఈ మేరకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది .మరి భవిష్యత్తులో ఏవి సుబ్బారెడ్డి రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది వేచి చూడాల్సి ఉంది.

బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

వెల్దుర్తి, ఆగస్టు 11, (మనం న్యూస్): స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ భవనంలో కలెక్టర్ కార్యాలయం బాల్య వివాహాల నిర్మూలన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహం నేరమని, బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాల గురించి వాస్తవాలు, గణాంకాలతో తెలిపారు. పేదరికం, చదువు లేకపోవడం, ఆడపిల్లల పట్ల చిన్న చూపు, ఆర్థిక భారంగా భావించడం, సాంఘిక ఆచారాలు, సాంప్రదాయాలు బాల్య వివాహాలు జరపడానికి గల కారణాలన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థల చొరవ చూని నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై వివదీకరించారు. చట్టాల గురించి వివరిస్తూ, బాల్య వివాహం చేసిన, చేసుకున్న, చూసి న, ప్రోత్సహించిన, హాజరైన వారు సైతం నేరస్తుల వుతారని స్పష్టం చేశారు. సమావేశంలో వెల్దుర్తి ప్రాజెక్ట్ సీడీపీఓ ల్యూక్, ఈఓఆర్డీ నరసింహులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, సెక్రటరీలు, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి సమష్టిగా కష్టపడాలి

- టి.జి భరత్

కర్నూలు, ఆగస్టు 11, మనం న్యూస్: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండి పార్టీ విజయానికి కషి చేయాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్లో క్లస్టర్ ఇంచార్జీలు, వార్డు ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలకు కర్నూలు నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాసమూర్తితో కలిసి ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని చెప్పారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేయాలని సూచించారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయితే రాష్ట్రం అన్నివిధాలా అభివద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రైతులు ఈ క్రాప్ నందు పంట నమోదు చేసుకోండి

హోళగుంద, ఆగస్టు 11,(మనం న్యూస్): రైతులు తమ పంట పొలాలలో వేసుకున్న పంటలకు సంబంధించి ఈ క్రాప్ నందు పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఆనంద్ తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్కు సంబంధించి రైతులు తమ పంట పొలాలలో వేసుకున్న పంటలకు రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. పంట నమోదు కార్యక్రమంతో ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా, పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ తదితర ప్రభుత్వ పథకాలకు అర్హులు కాగలరని ఆయన తెలియజేశారు. రైతులు పంట నమోదు కొరకు పొలం పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకము జిరాక్స్ పత్రాలతో ఫోన్ నెంబరు తో రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని సూచించారు.

సకాలంలో ప్రాజెక్టులను పూర్తి చేయడం

చంద్రబాబును చూసి జగన్ నేర్చుకోవాలి

- సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు, ఆగస్టు 11, మనం న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించి పనులు సకాలంలో పూర్తి ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారికి ఘనత ఉందని, అలాంటి ముఖ్యమంత్రిని ప్రజలు దూరం చేసుకోవడం బాధకరమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడటం జరిగింది. ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో చెప్పని అబద్ధం చెబుతూ ప్రజలను మోసం చేశారని, ఒక అవకాశం ఇవ్వమని ప్రధేయపడ్డారని, తీరా అవకాశమిస్తే ప్రజల నడ్డీ విరగగొడుతు న్నారని అన్నారు. చంద్రబాబు పదవిలో ఉండగా చేపట్టిన ప్రాజెక్టల పనులు కొంతమేరకు పెండింగ్లో ఉన్న వాటిని జగన్ పట్టించుకోవడం లేదని, పోలవరం ప్రాజెక్టును చంద్రబాబునాయుడు గారు 72 శాతం పూర్తి చేస్తే ఈ జగన్ ప్రభుత్వం 1 శాతం కూడా పూర్తి చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే సమయంలో పోలవరం పూర్తి చేసి రైతులకు నీళ్ళు అందిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు హామిని తుంగలో కలిపిన ఘనత నీకే దక్కుతుందని జగన్ రెడ్డి. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో చేపట్టిన ప్రాజెక్టుల యొక్క ప్రస్తుత స్థితిగతిని తెలుసుకునేందుకు ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం చేపట్టారని, అక్కడ పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టల యొక్క సెల్ఫీ తీస్తూ ప్రభుత్వానికి సవాలు విసురుతూ ప్రజలకు ప్రాజెక్టు యొక్క ఉపయోగాలను టీచర్ విద్యార్థులకు చెబుతున్న విధంగా వివరిస్తుంటే ప్రజల్లో వచ్చే స్పందనను తట్టుకోలేని జగన్ రెడ్డి వుంగనూరులో చంద్రబాబు నాయుడు కార్యక్రమం జరుగుతుండగా వైసిపి అల్లరి మూకలను అక్కడికి పంపి అట్టి కార్యక్రమాన్ని చెడ్డగొట్టడానికి ప్రయ త్నించడం జగన్ రెడ్డి వైఫల్యమేనని అన్నారు. జగన్ రెడ్డి సూచనల మేరకు చంద్రబాబు పై రాళ్ళు విసిరించి పెద్దిరెడ్డి మేకపోతు గాంభీర్యం. చూపించారని అన్నారు. పోలీసులు కూడా ప్రభుత్వానికి వత్తాసు పలుకు తూ న్యాయబద్ధంగా జరుగుతున్న కార్యక్రమానికి అడ్డుచెప్పడం సరికాదని అన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలపై వైసిపీ రౌడీలు, పోలీసులు దాడి చేసి తీవ్రంగా గాయపరచారని, అయితే తెలుగుదేశం పార్టీ వారే పోలీసులపై దాడులు చేసారని చెప్పడం సరైంది కాదని అన్నారు. యస్.పి వాస్తవాలు. తెలుసుకొని మాట్లాడారని, పెద్దిరెడ్డి చెప్పినట్లుగా నడుచుకుంటే ఒక రోజు సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు పోలీసు వ్యవస్తకు ఎంతో గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. 2024లో చంద్రబాబునాయుడు గెలుపు తధ్యమని తెలిసి చంద్రబాబు పై అక్రమంగా కేసులు పెట్టాలనే దురుద్దేశంలో తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల సందర్శనకు వెళితే, పెద్దిరెడ్డి తన అనుచరులచేత దాడి చేయించి తిరిగి చంద్రబాబునాయుడు పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం హాస్యాస్పదమని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఏ మాత్రం మంచిది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శాశ్వతం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు

కర్నూలు, ఆగస్టు 11, మనం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివద్ధి శాశ్వతమని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారు గురువారం రాత్రి మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న గారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పెద్దకడబూరు నందలి హరిజనవాడ నుండి బస్టాండ్ వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పదని ఎన్నో ప్రాజెక్టులు విద్యాలయాలు వైద్యాలయాలు నిర్మించిందని, మణిపూర్ సంఘటన దేశమంతా అట్టుడికి అక్కడి మెజారిటీ వర్గం వారు కొండ ప్రాంతాలలో నివసించే ఆడవారిని నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి, ఎంతోమంది అమాయకులను హత్య చేసినా పట్టించుకోకుండా మోడీ, అమిత్ షా లు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రెండుసార్లు మణిపూర్ వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కష్టాలను తెలుసుకొని సంఘటన జరిగి 80 రోజులైనా ప్రధానిగా ఉండి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తే మోడీ అమిత్ షా లు అధికార దాహంతో నోరు మెదపడం లేదని మణిపూర్ సంఘటనలు కనిపించడం లేదా అని హిందూ, ముస్లింలను వేరుచేసి ఓట్లు దండుకోవడం తప్ప బిజెపికి పనిలేదని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పాలించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ గారి కాంగ్రెస్ ప్రభుత్వాలలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని ప్రకతి ప్రసాదించిన ఇసుకకు వెలకట్టి అధికార పార్టీ నాయకులు అక్రమంగా కోట్లు సంపాదించుకుంటున్నారని ఇది దోపిడీ రాజ్యం కాదా అని ఇది ప్రజలపై భారమే కదా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ 60 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందంటున్నాడని ప్రధాని మీరు మాట్లాడే ఫోన్లు సాంకేతిక టెక్నాలజీ వ్యవస్థను అభివద్ధి చేసింది అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీని, నేడు సెల్ ఫోన్లు సాధారణ ప్రజలకు అందుబాటులో ఉన్నాయంటే అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ కషి అని తెలియజేశారు. ఇందిరా గాంధీ గారు ప్రధానిగా ఉన్నప్పుడు పేదవారికి ఇల్లు కట్టుకొనుటకు మూడు సెంట్లు, వ్యవసాయ భూమి ఐదు ఎకరాలు ఇస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి సెంటు స్థలం చూపించడం లేదని వారి ఇల్లేమో ఎకరాలలో వందల గదులతో నిర్మించుకున్నారని, పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వడం లేదని మన రాష్ట్రాన్ని దేశాన్ని అభివద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ప్రలోభాలు పెట్టే పార్టీలను నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ మీ వెన్నంటి ఉంటుందని హామీ ఇస్తూ, మంత్రాలయం ఇన్చార్జి కే బాబురావు కొన్ని కారణాల వల్ల రాలేకపోయాడని ఆయన ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఏర్పాటు చేసుకుందామని ఈ సమావేశంలో ఇంత పెద్ద సంఖ్యలో కదలివచ్చిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ 400 రూపాయలు ఉండగా, నేడు ఈ ప్రభుత్వాలు 1200 చేశాయని ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలయిన కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్లలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇస్తున్నాయని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తప్పకుండా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని సుధాకర్ బాబు హామీ ఇచ్చారు. అనంతరం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ జిల్లాలో కార్మిక సంఘమైన ఐఎన్టీయూసిని బలోపేతం చేయడమే లక్ష్యమని కార్మికుల సమస్యలు ఏవైనా ఉంటే మాకు తెలియజేయాలని కార్మికుల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని బతుకన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని కాంగ్రెస్ కోఆర్డినేటర్లు దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్ప, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, జిల్లా ఓబీసీ చైర్మన్ ఎం కాసిం వలి, ఆలూరు కోఆర్డినేటర్ చిప్పగిరి లక్ష్మీనారాయణ, కర్నూల్ మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారుతీ రావు, ఐఎన్టియుసి నాయకులు ఆనందం, జేమ్స్ పెద్దకడబూరు మండల నాయకులు గుడిసె నరసింహులు, జగతప్ప నాగరాజు, కటిక మహమ్మద్, బోయ మెట్టు లక్ష్మన్న, బొగ్గుల పరమేష్, చింతకుంట తిక్కన్న, బి ప్రసాద్ మొదలగువారు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మేరి మాతి మేరా దేశ్

- మాతి కో నామం - వీరోన్ కా వందన్ కార్యక్రమం

నందికొట్కూరు టౌన్, ఆగస్టు 11, (మనం న్యూస్): నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం పరిధిలోని జై కిసాన్ పార్కు నందు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమీషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో ఆజాది కా అమత్ మెత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరి మాతి మేరా దేశ్ మాతి కో నామం - వీరోన్ కా వందన్ కార్యక్రమం నిర్వహించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆజాదీ కా అమత్ మెత్సవ్ కార్యక్రమం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వరకు కొనసాగుతుంది.ఈ సందర్భంగా... నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జై కిసాన్ పార్కు నందు ఆజాదీ కా అమత్ మెత్సవ్ లో భాగంగా మేరి మాతి మేరా దేశ్ మాతి కో నామం - వీరోన్ కా వందన్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా మన దేశ మాజీ సైనికులను ఉద్దేశించి దేశం కోసం చేసిన వారి సేవలను ఉద్దేశించి పలువురు ప్రజాప్రతి నిధులు మాట్లాడారు. అనంతరం మాజీ సైనికులను ఘనంగా సన్మా నించారు. మాజీ సైనికులు : బి.జె కుటుంబ రావు, బి.వెంకటేశ్వర రెడ్డి, బి.ప్రసాద్, యం.రఘురామి రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, యన్ శ్రీనివాసులు, లావన్యా/ విజయ కుమార్, పుల్లమ్మ/ నాగయ్య , వై రామకిషోర్ రెడ్డి, సాంబ శివుడు, సుశీల/ దివాకర్, వెంకట రమణ రెడ్డి, యం.అహ్మద్ భాష, కె.రాజశేఖర్, కిషోర్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. అదే విధంగా చైర్మన్, కమీషనర్ ఆధ్వర్యంలో జై కిసాన్ పార్కు నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో రాజశేఖర్ బాబు, ఎంఈఓ ఫైజున్నిసా బేగం, మున్సిపల్ మేనేజర్ మంజునాథ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్ కౌన్సిలర్లు అబ్దుల్ హమీద్ మియ్య, పి.చాంద్ భాష, అబ్దుల్ రవూఫ్, లాలు ప్రసాద్, చెరుకు సురేష్ వైసిపి నాయకులు సప్లయర్ సత్యనారాయణ, రజిని కుమార్ రెడ్డి, డి.రమేష్, శాలి భాష, పి.రమే ష్, బ్రహ్మయ్య ఆచారి, వి.ఆర్ శ్రీను, బోయ శేఖర్, మున్సిపల్ సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.

సిద్దార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సహకార సొసైటీ సంఘాల చైర్మన్లు

- నందికొట్కూరు లో బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అభిమానుల సంబరాలు

నందికొట్కూరు ప్రతినిధి అగస్టు 11 (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి సహకారంతో శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం లోని 6 మండలాలలో ఉన్న 8 సహకార సొసైటీ సంఘాల చైర్మన్ లను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డికి చైర్మన్ లు అందరూ కతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన చైర్మన్ లు 1. బ్రాహ్మణ కొట్కూరు సొసైటీ చైర్మన్గా ఎం సతీష్ కుమార్ రెడ్డి,2, పిరు సాహెబ్ పేట సొసైటీ చైర్మన్గా తమ్మిదల నాగ తులసి రెడ్డి, 3. పగిడ్యాల సొసైటీ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి, 4. నాగంపల్లి సొసైటీ చైర్మన్ గా గౌరు జనార్దన్ రెడ్డి, 5. 80 బన్నూరు సొసైటీ చైర్మన్ వై.వి వెంకటరమణ 6. నందికొట్కూరు సొసైటీ చైర్మన్ జి. లక్ష్మీకాంతరెడ్డి, 7. వేంపేంట సొసైటీ చైర్మన్ మచ్చ పెద్ద వెంకటస్వామి, 8. మద్దూరు సొసైటీ చైర్మన్ గా గడ్డం కష్ణారెడ్డి వీరు నూతనంగా ఎన్నిక కావడం జరిగింది. నూతనంగా ఎన్నికైన చైర్మన్ లకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన చైర్మన్ లు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు, చైర్మన్ ల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మహానంది, ఆగస్టు 11, మనం న్యూస్: నల్లమల అటవీ ప్రాంతంలో ప్రమాద వశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మతి చెందినట్లు రోడ్డు సేఫ్టీ పోలీసులు పీరయ్య తెలిపారు. శుక్రవారం ప్రకాశం జిల్లా, పుల్లల చెరువుకు చెందిన ఆనంద రావు(32)అనే వ్యక్తి సొంత పని నిమిత్తం నంద్యాలకు వచ్చి బైక్ పై తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గిద్దలూరు నుండి నంద్యాల వైపు వస్తున్న మినీ లారీ పాత బ్రిడ్జి వద్ద డి కొనడంతో అక్కడికక్కడే మతి చెంది నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న రోడ్డు సేఫ్టీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మతుని యొక్క పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సీనియర్ జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

కర్నూలు, ఆగస్టు 11, మనం న్యూస్: జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ప్రాణాయానము, యోగాసనం చేయాలని, మాంసాహారాన్ని తగ్గించి ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినాలి నా వంతుగా జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా అండగా ఉంటా సమాజాభివద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులే జర్నలిస్టులని సమాజ సేవకుడు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సీనియర్ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. ఈరోజు కర్నూల్ నగరంలోని శ్రీరామ్ నగర్ లో అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ జర్నలిస్ట్ మధు ను పరమర్శించి ఆయన 5 వేలు రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. సీనియర్ వైద్యులు శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టు లు సరైన సమయంలో తిన్న లేక సరైన సమయంలో నిద్రాహారాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ విధి నిర్వాహనాలు చేస్తున్నారు. వారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జె ఎఫ్ ఫోటో వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామస్వామి చెన్నయ్యలు పాల్గొన్నారు.

స్వయం సహాయక అక్కా చెల్లెమ్మల సాధికారితే ప్రభుత్వ లక్ష్యం

- వరుసగా నాలుగో ఏడది వైయస్సార్ సున్నా వడ్డీ పథకం లబ్ది మొత్తాన్ని జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- తిరుపతి జిల్లాలో 36973 స్వయం సహాయక సంఘాలకు గాను రూ. 54.81 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- పొదుపు సంఘాల మహిళల ఆర్థిక జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా..
- వైయస్సార్ సున్నా వడ్డీ పథకం
- జిల్లా ఇన్చార్జి కలెక్టర్

తిరుపతిటౌన్, ఆగస్టు 11, మనం న్యూస్: స్వయం సహాయక సంఘాల అక్కా చెల్లెమ్మల సాధికారత దిశగా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డి.కె. బాలాజీ అన్నారు. శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం, జనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక నుండి నాలుగవ విడత స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం లబ్ది మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ చేసే కార్యక్రమానికి వర్చువల్ విధానంలో స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి.కె బాలాజీ ,అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మల సాధికారత కోసం.. ఆర్థిక భరోసాను కల్పించే దిశగా వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ పాంత్రంలోనే స్వయం సహాయక సంఘంలోనే పేద మహిళల యొక్క ఆర్థిక పురోభివృద్ధికి వైయస్సార్ సున్నా వడ్డీ పథకం దోహదపడు తుందని తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 36973 స్వయం సహాయక సంఘాల గాను సున్నా వడ్డీ సాయం కింద వైయస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.54.81 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి జ్యోతి, ఏపీ డి ప్రభావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, స్వయం సహాయక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి చెందాలనేదే సీఎం లక్ష్యం

- సున్నా వడ్డీ పథకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం, ఆగస్టు 11, మనం న్యూస్ : ప్రతి మహిళా ఆర్థికాభివద్ధి చెందాలనేదే సీఎం లక్ష్యమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి . శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సున్నా వడ్డీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే కు అధికారులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో నేర వేర్చలేని హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలోకి తొక్కిన మహానీయుడు మరో సారి మహిళలను మోసం చేసేందుకు మహిళా శక్తి పేరుతో రావడం సిగ్గుచేటన్నారు. సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ప్రతి మహిళా ఆర్థికాభివద్ధి చెందాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలను నేరుగా మహిళలకు అందించడమే కాకుండా ప్రజా ప్రతినిధులయ్యే 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద నియోజకవర్గంలోని మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం మండలాల్లోని 5094 గ్రూపులకు గాను రూ 5.27 కోట్లు తమ ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని వివరించారు. అంతే కాకుండా నాలుగు సంవత్సరాల కు గాను 22.92 కోట్లు డబ్బులు మహిళల ఖాతాలో కి జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో నాల్గవ సారీ ఎమ్మెల్యే గా గెలుపు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందజేశారు. శిధిలావస్థకు చేరిన వెలుగు, ఎంపీడీవో కార్యాలయంలను పరిశీలించిన ఎమ్మెల్యే నివేదిక లు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమారెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, ఎంపిడిఓ లు మణిమంజరి, సుబ్బరాజు, ఏపీఎం లు జయశ్రీ, సత్యమ్మ, రాజశేఖర్, శాంతి, సర్పంచ్ లు తెల్లబండ్ల భీమయ్య, పాల్ దినకరన్, ఎంపీపీలు లవకుశ ఈరన్న, అమరేష్, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ లు టెల్ పరమేష్, వీరనాగప్ప, మాజీ జడ్పీటీసీ మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్ శెట్టి, నాయకులు ప్రహ్లాద ఆచారి, ఏకాంబరెడ్డి, జాము ముక్కన్న, జనార్దన్ రెడ్డి, సోమి రెడ్డి, శివకుమార్, వీరయ్య శెట్టి, రామకష్ణ, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి తదితరులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడి తగ్గుతుంది

మహానంది, ఆగస్టు 11, మనం న్యూస్: రైతులు పంట పొలాల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడి తగ్గుతుందని మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం లోని బొల్లవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. పంట పొలాలను పరిశీలించి అక్కడే రైతులతో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రారంభంలో విత్తనాలు విత్తేముందు కానీ నారుమల్ల పెంపకానికి ముందు విత్తన శుద్ధిని ప్రతి కేజీ వరి విత్తనానికి 8 నుంచి 10 గ్రాములు సుడోమోనాస్ కలిపి చేయాలన్నారు. దీని ద్వారా మొక్కకు ఒక నెల వరకు మచ్చ, అగ్గి తెగులు ఇతర రకాల తెగుళ్లు రాకుండా ఉంటాయన్నారు. వరి నాటిన తర్వాత లింగాకర్షణ బుట్టలు అక్కడక్కడ ఆరు లేదా ఏడు ఉంచితే వాటి యందు ఫైరులోని రకరకాల పురుగులు అందులో పడుతాయి అని మనం వాటిని గమనించుట ద్వారా ఏ మందు ఎప్పుడు ఎంత మోతాదులో పిచికారి చేయాలో తెలిపోతుందన్నారు. అనవసరంగా వివిధ రకాల మందులు మోతాదుకు మించి పిచికారి చేయకుండా ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు.

వరిలో కలుపు నివారణ కోసం అనేక రకాల కలుపు మందులు ఉన్నాయని వాటిని వినియోగిస్తే కూలీల ఖర్చు తగ్గుతుంది అన్నారు. జీవామతలను క్రిమిసంహారక మందులకు బదులు ఉపయోగించుకోవాలన్నారు. దీని ద్వారా కూడా పెట్టుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడితే ఖర్చు తగ్గడంతో పాటు పంటకు చీడపీడలు రాకుండా ఉండడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది అన్నారు. భూసారం పెరిగి దిగుబడి పెరగడంతో పాటు రైతులకు లాభాలు వస్తాయని నాగేశ్వర్ రెడ్డి సూచిం చారు. రైతులు వరి నాటిన 30 రోజుల తర్వాత కూడా విరివిగా 20 20 0 13 రసాయనిక ఎరువును విచ్చలవిడిగా వెదజల్లుతున్నారని దీనివల్ల పెట్టుబడి పెరుగుతుంది కానీ ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. పలు దఫాలుగా యూరియా మరియు ఫొటోస్ వేయడం వల్ల పిలకలు వద్ది చెందడంతో పాటు పొట్ట దశలో వెన్ను అభివద్ధి చెందడంతో పాటు వెన్ను విరిచిన తర్వాత గింజ నాణ్యత పెరుగుతుందన్నారు. మొక్క కూడా రోగ నిరోధక శక్తి పెరిగి చీడపీడల నుండి రక్షించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మరియు గ్రామ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ చంద్రశేఖర్, రైతులు, తదితర రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అత్య పాత్య క్రీడల్లో రాణించాలి

- ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు

కర్నూల్ ఆగస్టు 11, మనం న్యూస్: ఈనెల 19 20 తేదీల్లో కర్నూల్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అత్య పాత్య క్రీడల్లో జిల్లా క్రీడాకారులు పథకాలు సాధించాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అత్య పాత్య క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అతి పురాతనమైన క్రీడల్లో ఆత్య పాత్య క్రీడా ఒకటి ని ఆయన గుర్తు చేశారు. ఈ క్రీడను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. దర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆధ్యాత్యా సీఈఓ నాగరిక తమయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ పవన్, గౌరవ అతిథి టి గంగాధర్, తదితర ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లాలో 36,626 సంఘాలకు గాను మొత్తం రూ.48.95 కోట్లు విడుదల

నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 11, మనం న్యూస్: స్వయం సహాయక సంఘ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచడం కోసం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, జనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక ద్వారా వరుసగా నాలుగో ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు ''వైఎస్సార్ సున్నా వడ్డీ'' పథకం లబ్ది మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, హస్త కళల డైరెక్టర్ సునీత అమతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి. మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ప్రగతి కోసం.. సున్నా వడ్డీ లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి, రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా పట్టణం, గ్రామీణంలో ఉన్న 36,626 స్వయం సహాయక సంఘాలకు గాను ''సున్నా వడ్డీ'' సాయం మొత్తం రూ.48.95 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళ బాగుంటేనే ఇల్లు బాగుంటుందని తద్వారా గ్రామం, రాష్ట్రం, సమాజం బాగుంటుందని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి 90 శాతం పథకాలు మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. గ్రూపులో ఉన్న మహిళా సభ్యులు చిన్న చిన్న వ్యాపారం చేస్తూ పెద్ద, పెద్ద వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ బ్యాంకుల నుండి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్కచెల్లెమ్మల మీద ఏ మాత్రం వడ్డీ భారం పడకుండా, ప్రభుత్వమే వారి తరపున వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద ఆ భారాన్ని భరిస్తుందన్నారు. అనంతరం వరుసగా నాలుగో ఏడాది సంబంధించి ''వైఎస్సార్ సున్నా వడ్డీ'' పథకం క్రింద జిల్లాలోని పట్టణ, గ్రామీణ పరిధిలో 36,626 సంఘాలకు గాను మంజూరయిన రూ.48.95 కోట్ల మొత్తాన్ని లబ్దిదారులకు మెగా చెక్కు రూపంలో అందించారు.

ఈవో చేతుల మీదుగా అత్యాధునిక తాళపత్ర స్కానర్ ప్రారంభం

తిరుపతి(టీటీడీ),ఆగస్ట్ 11, మనం న్యూస్:: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక తాళపత్ర స్కానర్ను శుక్రవారం టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, జెఈవో శ్రీమతి సదా భార్గవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర తాళపత్ర పరిశోధన సంస్థ దేశంలోనే అతిగొప్ప సంస్థగా ఎదగాలని, టీటీడీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. తాళపత్రాల్లో దాగి ఉన్న రహస్యాలను అందరికీ అందించాలని, ఇందుకోసం ఈ స్కానర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సంస్థ దేశంలోనే ప్రసిద్ధ తాళపత్ర పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డా. ఏ.వి. రాధేశ్యామ్, డీన్లు గోలి సుబ్రహ్మణ్య శర్మ, డా. ఫణియాజులు, తాళపత్ర విభాగాధిపతి విజయలక్ష్మి, పీఆర్వో డా. టి.బ్రహ్మాచార్యులు సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేస్తే ప్రతిఘటిస్తాం

- బి .టీ . నాయుడు

కర్నూలు, ఆగస్టు 11, మనం న్యూస్: కోడుమూరు నియోజకవర్గం నందు కోడుమూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రవికుమార్ గౌడ్ తెలుగుదేశంపార్టీని బలోపేతం చేస్తున్నందున ఇది ఓర్వలేని వైసిపి రౌడీ మూకలు శుక్రవారం ఉదయం దాడి చేసి గాయపరచడం జరిగింది. విషయం తెలుసుకున్న కర్నూలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ , బి .టీ .నాయుడు నియోజకవర్గం ఇన్చార్జీ ఆకేపోగు ప్రభాకర్ తో కలిసి రవికుమార్ గౌడును పరామర్శించడం జరిగింది. ఈ సంధర్భంగా బీ.టి.నాయుడు మాట్లాడుతూ జగన్రెడ్డి వైఫల్యాలను ఎత్తి చూపుతూ టీడీపీని బలోపేతం చేస్తున్న రవికుమార్ గౌడ్ పై వైసిపి రౌడీ మూకలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, దీనిపైన పోలీసులు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి దాడులు పసురావతం అయితే ప్రతిఘటన తప్పదని తెలియజేశారు. వైసిపి వారి దాడులకు తెలుగుదేశంపార్టీ వారు భయపడాల్సిన అవసరం లేదని, తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు రాలు కోట్ల కవితమ్మ, కె.ఇ.మల్లిఖార్జున గౌడ్, డి. మొదలగు వారు పాల్గొన్నారు. సుందర్ రాజు, గజేంద్ర గోపాల్ నాయుడు, ఎల్లప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేలతల్లికి నమస్కారం

మహానంది, ఆగస్టు 11, మనం న్యూస్: నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అనే కార్యక్రమం ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహానంది మండల పరిధిలోని మసీదుపురం, సీతారామాపురం, గాజులపల్లి, తమడపల్లి,గాజులపల్లి ఆర్ ఎస్ గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఉపాధి హామీ పథకం ఏపిఓ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎల్డిఓ జనార్దన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంక్షేమంకోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను, సహసవంతులను, వీరులను స్మరించుకోవాలసి ఉందన్నారు. పుట్టుకతో ఈ నేలపై బంధం పెంచుకున్న మనము దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపాలసి ఉందన్నారు. అలాగే దేశంకోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవడం మన కర్తవ్యమన్నారు. శిలాపలకాల చుట్టు మట్టి దీపాలను వెలిగించారు. దేశంకోసం ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న తమడపల్లి వాసులు వెంకటేశ్వర్లు, కరిముళ్ల, నాగముని, వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. మట్టిని చేతిలో పట్టుకుని పంచ ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివనాగజ్యోతి, పి ఆర్ ఏ ఈ రాముడు, ఈ సి రామేశ్వర రెడ్డి, పంచాయితీ కార్యదర్శి లు వెంకటయ్య, ఇర్ఫాన్, భాస్కర్, సర్పంచులు లక్ష్మీ రెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున రెడ్డి, బుడ్డారెడ్డిగారి ప్రభాకర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్రాన్‌ను సానబెడితే.. మేలిమి వజ్రమవుతాడు : లారా

భారత యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్‌పై వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆకట్టుకొని భారత జట్టులో చోటు దక్కించుకున్న ఉమ్రాన్ మాలిక్.. ఇంకా నేర్చుకోవాల్సింది ఉందని లారా పేర్కొన్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 16వ సీజన్లో సన్‌రైజర్స్ జట్టుకు లారా హెడ్ కోచ్గా వ్యవహరించిన విషయం తెలిసిందే. వేగంతోనే ప్రపంచ స్థాయి బ్యాటర్లను బోల్తా కొట్టించలేమని.. ఆ విషయం ఉమ్రాన్ ఎంత త్వరగా నేర్చుకుంటే అతడికి అంత ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని లారా పేర్కొన్నాడు.

'కేవలం బంతి వేగంగా వేస్తే సరిపోదు. ప్రపంచంలో బెస్ట్ ప్లేయర్లు ఎవరూ వేగంతో ఇబ్బంది పడలేదు. ఈ విషయం ఉమ్రాన్ ఎంత త్వరగా నేర్చుకుంటే అతత మంచింది. ఉమ్రాన్లో టాలెంట్కు కొదవ లేదు. సరైన దిశానిర్దేశం చేస్తే అతడు అద్భుతాలు సృష్టించగలడు. కేవలం వేగంగా బౌలింగ్ చేస్తే సరిపోదు. దాంతో పాటు అదనంగా ఏదైనా చేయగలగాలి అప్పుడే వికెట్లు దక్కుతాయి. మ్యాచ్ పరిస్థితిని అంచన వేస్తూ.. జట్టుకు ఏం కావాలో తెలుసుకొని బౌలింగ్లో వేరియేషన్స్ కనబర్చినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయి' అని లారా అన్నాడు.

స్టెయిన్‌తో శిక్షణ ఇప్పిస్తే..

దక్షిణాఫ్రికా గ్రేట్ పేసర్ డెల్ స్టెయిన్‌తో ఉమ్రాన్కు శిక్షణ ఇప్పిస్తే.. భారత జట్టుకు ఎంతో మేలు జరుగుతుందని లారా అభిప్రాయపడ్డాడు. గతంలో వసీం అక్రమ్, మాల్కం మార్షల్, మైఖేల్ హోల్డింగ్ వంటి వాళ్లు ఆరంభంలో పేస్తో ప్రత్యర్థులను బెంబేలెత్తించినా.. ఆ తర్వాతి

కాలంలో వేరియేషన్స్ కనబర్చారని లారా గుర్తు చేసుకున్నాడు. వాళ్లలాగే సుదీర్ఘ కాలం కొనసాగ గల సత్తా ఉమ్రాన్లో ఉందని.. అతడికి సరైన మార్గనిర్దేశకత్వం అవసరమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న ఉమ్రాన్.. నిలకడగా జాతీయ జట్టులో చోటు దక్కించుకోలేక ఇబ్బంది పడుతున్నాడు.

ఐర్లాండ్ సిరీస్‌కు లక్ష్మణ్ దూరం.. కోచ్ బాధ్యతలు ఎవరికి..?

ఐర్లాండ్‌తో సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్. జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని ఈ మూడు టీ20ల సిరీస్కు వీవీఎస్ లక్ష్మణ్ వెళ్లడం లేదు. ఈ విషయాన్ని నేషనల్ క్రికెట్ అకాడమీ వెల్లడించింది. దాంతో, అతడి స్థానంలో ఎవరు వెళ్లనున్నారు? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు సహాయక సిబ్బందిలో కొందరు అమెరికా పర్యటనలో ఉన్నారు. దాంతో, ద్రవిడ్ గైర్హాజరీలో లక్ష్మణ్ విండీస్ సిరీస్‌కు కోచ్‌గా వ్యవహరిస్తారనే వార్తలు వినిపించాయి. లక్ష్మణ్ బదులు సితాన్షు కొటక్, సాయిరాజ్ బహతులేలు మిగతా సహాయక సిబ్బందితో ఐర్లాండ్కు వెళ్లే అవకాశం ఉంది. ఆగస్టు 15న భారత జట్టు డబ్లిన్కు బయలే దేరనుంది. ఆగస్టు 18వ తేదీన తొలి టీ20 మ్యాచ్ జరుగనుంది. 20న రెండో, 23వ తేదీన మూడో మ్యాచ్లో ఇరుజట్లు తలపడనున్నాయి. వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా ఈ సిరీస్తో అంతర్జాతీయ క్రికెట్లో పునరాగమనం చేయనున్నాడు. ఆసియా కప్, వన్డే వరల్ కప్ టోర్నీల్లో కీలకమైన ఈ యార్కర్ కింగ్ ఈ పర్యటనలో ఏ మేరకు రాణిస్తాడు? అనే దానిపై అందరి కళ్లు నిలిచాయి.

ఇన్స్టాగ్రామ్‌ను ముంచెత్తిన రొనాల్డో..

60 కోట్లమంది ఫాలోవర్స్‌తో రికార్డు

క్రిస్టియానో రొనాల్డో.. ఈ పేరు వింటే ఫుట్బాల్ అభిమానులకు పూనకలే! అంతలా ఫుట్‌బాల్ చెరగని ముద్ర వేసిన రొనాల్డో రికార్డుల మీద రికార్డులు తిరుగరాస్తూనే ఉన్నాడు. ఇప్పటికే లెక్కలు మిక్కిలి రికార్డులను తన పేరిట లిఖించుకున్న ఈ పోర్చుగల్ స్టార్ తాజాగా మరో ఘనత ఖాతాలో వేసుకున్నాడు. ఇన్స్టాగ్రామ్‌లో ఏకంగా 600 మిలియన్ల ఫాలోవర్ల మార్క్ చేరుకున్నాడు. అంటే.. అతడి 60 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. దాంతో, రికార్డు స్థాయిలో ఇంతమంది అభిమానులను దక్కించుకున్న తొలి వ్యక్తిగా రొనాల్డో అరుదైన ఘనత దక్కించుకున్నాడు. అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీకి 482 మిలియన్.. అంటే 48 కోట్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ప్రపంచంలోని మేటి ఫుట్‌బాలర్ అయిన రొనాల్డో నిరుడు నవంబర్లో 500 మిలియన్ల (50 కోట్ల) ఫాలోవర్లను చేరుకున్నాడు. ఈ ఫార్వర్డ్ ప్లేయర్ స్వల్ప వ్యవధిలోనే మరో 10 కోట్ల అభిమాన గణాన్ని సంపాదించాడు. తన అద్భుత ఆటతీరుతో మైదానంలో ప్రత్యర్థులకు సింహ స్వప్నంలా నిలిచే రొనాల్డో భవిష్యత్లో మరిన్ని రికార్డులు కొల్లగొడు తాడనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు అనిపిస్తుంది.

రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలపై హైకోర్టు స్టే..

కారణం ఏంటంటే..?

భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలపై హై కోర్టు స్టే విధించింది. ఈ ఎన్నికల్లో తమకు ఓటు హక్కు కల్పించాలని హర్యానా రెజ్లింగ్ అసోసియేషన్ పిటిషన్ దాఖలు చేయడమే అందుకు కారణం. దాన్ని విచారణకు స్వీకరించిన హర్యానా, పంజాబ్ హైకోర్టు ఆగస్టు 12న జరగాల్సిన భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలపై స్టే విధించింది. దాంతో, కొత్త షెడ్యూల్ ప్రకారం నేడు జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయి.తమది గుర్తింపు పొందిన సంస్థ మాత్రమే కాకుండా భారత రెజ్లింగ్ సమాఖ్యకు అనుబంధ సంస్థ కూడా అని హర్యానా రెజ్లింగ్ ఆసోసియేషన్ తరపు న్యాయవాది రవిందర్ మాలిక్ ఆ పిటిషన్లో పేర్కొన్నారు.

హిమాలయాల్లో సందడి చేస్తున్న రజనీకాంత్..

సూపర్‌స్టార్ రజనీకాంత్‌లోఆధ్యాత్మిక భావాలు చాలా ఎక్కువనే విషయం అందరికి తెలిసిందే. మానసిక ప్రశాంతత కోసం ఆయన ప్రతీ ఏటా హిమాలయాలను సందర్శిస్తారు. కరోనా వల్ల గత నాలుగు సంవత్సరాలు హిమాలయాలకు దూరంగా ఉన్న రజనీ తన తాజా సినిమా జైలర్ విడుదలకు ముందు హిమాలయాలకు వెళ్లారు. సూపర్ స్టార్ రజనీ కాంత్ ప్రధాన పాత్రలో తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్కుమార్ తెరకెక్కించిన తాజా చిత్రం జైలర్. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పాజిటీవ్ రెస్పాన్స్తో దూసుకుపోతుంది. అన్నాత్తే వంటి భారీ డిజాస్టార్ తర్వాత అటు రజనీకాంత్, బీస్ట్ ప్లాఫ్ తర్వాత ఇటు నెల్సన్ ఇద్దరు మాస్ కంబ్యాక్ ఇచ్చారని నెటిజెన్లు తెలుపుతున్నారు. ఇక తన సినిమాల విడుదలకు ముందు రజనీ హిమాలయా యాత్రకు వెళతాడన్న సంగతి తెలిసిందే. కరోనా వల్ల గత నాలుగు సంవత్సరాలు హిమాలయాలకు దూరంగా ఉన్న రజనీ జైలర్ విడుదలకు ముందు హిమాలయాలకు వెళ్లారు. తన స్నేహితులతో కలిసి రజనీ హిమాలయాలకు వెళ్లగా.. వంతెనపై తన స్నేహితులతో కలిసి ఫోటోలు దిగాడు. తెల్లటి కుర్తా, పైజామా ధరించి, నుదుటిపై బొట్టు పెట్టుకుని రజనీ ఉన్నాడు. దీనికి సంబం, దించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సమంతకు అరుదైన గౌరవం..

వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పరేడ్‌కు ఆహ్వానం

ఏడాది పాటు సినిమాలకు సెలవులు పెట్టి హాలీడే వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తుంది చెన్నై సొగసరి సమంత. ఓ వైపు మయోసైటిస్ వ్యాధికి సంబంధించిన చికిత్స తీసుకుంటూనే మరోవైపు స్నేహితులతో కలిసి సందడి చేస్తుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీకి ఓ అరుదైన గౌరవం దక్కింది. న్యూయార్క్లో జరుగుతున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సమంత పాల్గొన బోతుందట. వరల్ లార్జెస్ట్ ఇండియా డే పరేడ్‌లో పాల్గొనే గొప్ప ఆహ్వానం సమంతకు దక్కింది. సమంతతో పాటు నటుడు రవికిషన్, నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్లకు కూడా ఆహ్వానం అందిందట. గతంలో ఈ కార్యక్రమానికి అభిషేక్ బచ్చన్ రానా, అల్లు అర్జున్, అర్జున్ రాంపాల్, సన్నీ డియోల్, రవీనా టాండన్, తమన్నాలు హాజరయ్యారు.ఇక సామ్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఈ బ్యూటీ నటించిన ఖుషీ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు శివ నిర్వాణ దర్శకుడు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, పాటలు సినిమాపై ఓ రేంజ్లో హైప్ క్రియేట్ క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 1న గ్రాండ్ లెవల్లో ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. దీనితో పాటుగా వరుణ్ ధావన్‌తో కలిసి నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్లో సామ్ కాప్‌గా కనిపించనుంది.

సినీ నటి జయప్రదకు ఆర్నెళ్లు జైలు శిక్ష

సినీ నటి, మాజీ ఎంపీ జయప్రదకు చెన్నై కోర్టు షాకిచ్చింది. తమిళనాడులోని ఎగ్మోర్ కోర్టు జయప్రదకు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. చెన్నైకి చెందిన రామ్ కుమార్, రాజబాబుతో కలిసి జయప్రద అన్నారోడ్డులో ఓ సినిమా థియేటర్ను నడిపించింది. కాగా ఈ సినిమా థియేటర్లో పని చేసే కార్మికులు నుంచి వసూలు చేసిన ఈఎస్ఐ మొత్తాన్ని చెల్లించలేదని కార్మిక భీమా కార్పొరేషన్ కోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. జయప్రదతో పాటుగా మరో ముగ్గురికి ఎగ్మోర్ కోర్టు ఆర్నెళ్లు జైలు శిక్ష విధిస్తూ.. ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున జరిమానా వేసింది. ఎనభై, తొంభై దశకాల్లో జయప్రద ఓ సంచలనం.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.